www.vaarthavedhikasurya.com

PRGI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | సంపుటి : 1 | సంచిక : 264 | గురువారం, ఫిబ్రవరి 19, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి | పేజీలు : 8 | వెల : 5-00

Yadadri Bhuvanagiri | Volume:1 | Issue:264 | thursday, February 19, 2026 | Editor: POLOJU SRINIVASA CHARY | Pages : 8 | Rs: 5.00

## రాష్ట్ర పోలీస్ అథారిటీ కమిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్



మోత్కూరు, ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య): రాష్ట్ర పోలీస్ అథారిటీ కమిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా బుధవారం నాడు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ తెలిపారు. ఇలాంటి జన్మదినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం..

### మంత్రి పొన్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య): సచివాలయంలోని ఛాంబర్ లో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో




పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం . ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తాం . అలాగే ఎల్ టు కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారు ,హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ౦ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పెండింగ్‌లో ఉన్న 2 బెడ్ రూమ్ ఇల్లు పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు,. ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్ధిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.



# గ్రీన్ ఎనర్జీ తెలంగాణ

ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్తు ఉత్పాదకతే అసలైన కరెన్సీ. విద్యుదుత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తాయి. తెలంగాణను 2034 నాటికి ప్రస్తుత 200 బిలియన్ డాలర్ల నుంచి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం.



- రాష్ట్రంలో భావి పురోగతి అంతా గ్రీన్ ఎనర్జీతోనే..
- 2034 నాటికి నెట్‌జీరో నగరంగా హైదరాబాద్
- కోర్ అర్బన్ నుంచి పరిశ్రమల తరలింపు..
- నగరమంతటా కాలుష్య నివారణకు చర్యలు
- 'క్లైమేట్ వీక్' సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

2 లో..

# రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

### - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య): రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్, 41 వ డివిజన్ లలో సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పార్కుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో మంత్రి మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలోని పార్కులన్నీటిని మోడల్ పార్కులుగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉన్నట్లుగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, తాగునీటికి అత్యంత ప్రాధన్యత ఇవ్వడం జరుగుతుందని,పట్టణానికి 24 గంటలు మంచినీటి సరఫరా ఉండేలా లతీఫ్ షాబ్ గుట్ట వద్ద ఇదివరకే తాగునీటి సరఫరాకు



శంకుస్థాపన చేయడం జరిగిందని , శానిటేషన్ విషయమైఇక పై పట్టణంలో ఆకస్మిఖ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మేయర్, డిప్యూటీ మేయర్ తో సహా కార్పొరేటర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.లో వోల్టేజ్ సమస్యను తొలగించేందుకు పట్టణం చుట్టూ సబ్‌స్టేషన్ల నిర్మాణంతో పాటు, లైన్ల షిఫ్టింగు వంటివి చేపట్టామని ,900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, బొట్టుగూడ మాదిరిగానే మరికొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, 20 కోట్ల రూపాయలతో చేపట్టిన న్యాక్ భవనం నిర్మాణంలో ఉందని, 84 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఎస్ఎల్ బిసి సొరంగం లైనింగ్ పనులు నిన్నటి నుండి ప్రారంభమయ్యాయని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సాగునీటిని అందిస్తున్నామని, లతీఫ్ షాబ్ గుట్ట ,బ్రహ్మంగారి గుట్టకు ఘాట్రోడ్ల నిర్మాణం ,ఔటర్ రింగ్ రోడ్డు, 8 సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, పట్టణాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రెండు సంవత్సరాలలో స్మార్ట్ సిటీ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. అంతేకాక పారిశ్రామికంగా నల్గొండ ను అభివృద్ధి చేసి పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దామని, అన్ని కాలనీలలో పార్కులు, రోడ్లు, డ్రైనేజీ అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని, సమస్యలను ప్రజలు సమస్యలను మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇకపై నల్గొండ పట్టణం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేలా రౌడీయిజం, గంజాయిజల పై ఉక్కు పాదం మోపుతామని , పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్కుల అభివృద్ధికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. పార్కుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదంతో పాటు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేయడం సంతోషమని, దీనిని ఆదర్శంగా తీసుకొని ఇతర మున్సిపాలిటీలో సైతం అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని ,అలాగే నల్గొండలో తాగునీరు, శానిటేషన్ ,డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం బాగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పట్టణవాసులు సేదదీరేందుకు పార్కులు ఉపయోగపడతాయన్నారు.



# బాల్క సుమన్‌కు రిమాండ్

### 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన మంచిర్యాల కోర్టు

**సుమన్‌తో పాటు మరో ముగ్గురిని కూడా జైలుకు తరలింపు**

**క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటన**


మంచిర్యాల జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన ఘటనలకు సంబంధించి బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మంచిర్యాల మేజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఆయనతో పాటు మరో ముగ్గురికి కూడా కోర్టు రిమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై దాడి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలతో మంగళవారం రాత్రి ఆయనపై కేసు నమోదైంది. దాంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చారు. వివరాల్లోకి వెళితే, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా మంగళవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ

మిగతా 2లో..

# కాంగ్రెస్ అగ్రనేతలకు హరీశ్‌రావు బహిరంగ లేఖ

### హామీలు,వైఫల్యాలపై చర్చించండి


హైదరాబాద్,(వార్తా వేదిక సూర్య): ఢిల్లీలో గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులతో జరగనున్న సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, వాటి అమలులో వైఫల్యాలపై చర్చించాలని భారాస శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్ రావు డిమాండ్ చేశారు. హామీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డికి దిశానిర్దేశం చేయాలని కోరుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మీనాక్షి నటరాజన్, సిద్ధరామయ్యలకు బుధవారం



మిగతా 2లో..

## డీఈఈసెట్ నిర్వహణ విద్యామండలికి అప్పగింత

హైదరాబాద్: రాష్ట్రంలో రెండేళ్ల డీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి డీఈఈసెట్ నిర్వహ ణ బాధ్యతను రాష్ట్ర ఉన్నత విద్యామం డలికి అప్పగించాలని పాఠశాల విద్యా శాఖ యోచిస్తోంది. ఎన్నో ఏళ్లుగా ఆ ప్రవేశ పరీక్షను పాఠశాల విద్యాశాఖనే నిర్వహిస్తోంది. తాజాగా విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డిని విద్యాశాఖ ఉన్నతాధికారులు సంప్రదించారు. డీఈఈసెట్‌ను నిర్వహించేందుకు తమకు ఎటువంటి ఇబ్బంది లేదని ఛైర్మన్ తెలిపారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి.. అనుమతిస్తే విద్యామండలికి అప్పగించనున్నారు. కాకపోతే ఈ నెలాఖరుకు డీఈఈసెట్ నోటిఫికేషన్ జారీ చేస్తామని ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఈసారికి రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎస్సీఈఆర్టీ) విభాగమే నిర్వహించి.. 2027లో విద్యామండలికి ఇవ్వనున్నారు.





# జైలు నుంచి విడుదలైన ఐబొమ్మ రవి

- పైరసీ కేసులో అరెస్టయిన 'ఐబొమ్మ' రవికి బెయిల్
- చంచల్‌గూడ జైలు నుంచి విడుదల
- షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన తెలంగాణ హైకోర్టు
- దేశం విడిచి వెళ్లొద్దంటూ కఠిన నిబంధనలు విధింపు
- మూడు నెలల క్రితం రవిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

హైదరాబాద్,(వార్తా వేదిక సూర్య): పైరసీకి కేంద్రంగా మారిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవి నేడు చంచల్ గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. పైరసీ కేసులో అరెస్టయిన రవికి తెలంగాణ హైకోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. తెలుగు సినిమాలను పైరసీ చేస్తూ వెబ్‌సైట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేస్తున్నారన్న ఆరోపణలపై సైబర్ క్రైమ్ పోలీసులు మూడు నెలల క్రితం, గత నవంబరులో రవిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. విదేశాల నుంచి వెబ్‌సైట్‌ను నడుపుతూ, బెట్టింగ్ యాప్‌ల ద్వారా కోట్ల రూపాయలు ఆర్జించినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. ఈ పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ఫిర్యాదులు అందాయి.అరెస్ట్ తర్వాత రవి పలుమార్లు బెయిల్ కోసం ప్రయత్నించినా ఫలితం లభించలేదు. చివరకు హైకోర్టును ఆశ్రయించగా,

మిగతా 2లో..

## సాగునీటి ప్రాజెక్టుల రుణాల్లో
# కీలక అడుగు

- తక్కువ వడ్డీకి అప్పులు తెచ్చి చెల్లింపులు
- వడ్డీ భారం తగ్గింపే లక్ష్యం

హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టులకు తీసుకున్న రుణాలకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారీ మొత్తాన్ని ప్రభుత్వం తిరిగి చెల్లించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రుణాలకు వడ్డీ, అసలు తిరిగి చెల్లించడానికి రూ.9,871 కోట్లను నీటిపారుదల శాఖకు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది. అయితే జనవరి 21 నాటికే రూ.33,057 కోట్లు చెల్లించారు. ఈ నెల, వచ్చే నెలలో మరో రూ.2,150 కోట్లు చెల్లించనున్నట్లు తెలిసింది. దీంతో ఒక ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ.35 వేల కోట్లకు పైగా వడ్డీ, అసలు తిరిగి చెల్లించినట్లవుతుందని నీటిపారుదల శాఖ వర్గాలు పేర్కొన్నాయి. దీనివల్ల రానున్న సంవత్సరాల్లో వడ్డీ భారం తగ్గనుంది. కాళేశ్వరం ఎత్తిపోతల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 'కాళేశ్వరం ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ద్వారా.. దేవాదుల, సీతారామ ఎత్తిపోతల, సీతమ్మసాగర్, కంతనపల్లి, వరద కాలువకు 'తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ద్వారా గత ప్రభుత్వం రుణాలు తీసుకొంది. బ్యాంకులు, రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, నాబార్డు తదితర సంస్థలు రుణాలు ఇచ్చాయి. ఈ రుణాలకు అసలు, వడ్డీ కింద తిరిగి చెల్లింపులు గత ప్రభుత్వంలోనే ప్రారంభమయ్యాయి. అయితే అధిక వడ్డీలకు రుణాలు తెచ్చారని, 10 నుంచి 11 శాతం వరకు వడ్డీకి తీసుకోవడం వల్ల ప్రభుత్వంపై చాలా భారం పడుతోందని, ప్రాజెక్టులపై చేసే ఖర్చు కంటే వడ్డీలు, అసలు తిరిగి చెల్లించడానికే ఎక్కువ మొత్తం అవుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో పేర్కొన్నారు. తక్కువ వడ్డీకి, ఎక్కువ సంవత్సరాల్లో చెల్లించేలా రుణాలు ఇస్తున్న సంస్థల నుంచి తీసుకొని పాత రుణాలు తిరిగి చెల్లించడం వల్ల ఖజానాపై భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వేరే సంస్థల నుంచి రుణాలు తీసుకొని 'కాళేశ్వరం కార్పొరేషన్', 'ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ద్వారా తెచ్చిన రుణాలను తిరిగి చెల్లించడం ప్రారంభించారు.

## నిరంతరం పరుగెత్తడమే
# పోలీసింగ్:
## డీజీపీ శివధర్‌రెడ్డి

పోలీసింగ్ అంటే నిర్దేశిత దూరం పరుగెత్తి ఆగే మారథాన్ వంటిది కాదని, నిరంతరం పరుగెత్తడం విధి నిర్వహణలో భాగమని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీసుల విధులకు, ఆటలకు అవినాభావ సంబంధం ఉందని, బృందంగా పనిచేయడంతోపాటు సమయస్ఫూర్తి, మానసిక, శారీరక దారుఢ్యం అందులో భాగంగా ఉంటాయన్నారు. సైబరాబాద్ పోలీసులు ఆతిథ్యమిస్తున్న '4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్'ను బుధవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని కమిషనరేట్ మైదానంలో డీజీపీ ప్రారంభించారు. రాష్ట్రంలోని 33 జిల్లాలు, కమిషనరేట్ల నుంచి హాజరైన 18 జట్ల క్రీడాకారులు, అశ్వదళం నుంచి డీజీపీ గౌరవ వందనం స్వీకరించి..క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ..'తెలంగాణలో ఆటలను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశంలోనే తొలిసారి క్రీడా విధానాన్ని తీసుకొచ్చారు. ఈ ప్రాంతంలో 1950 నుంచే క్రీడా సంస్కృతి ఉంది. ఫుట్‌బాల్‌లో హైదరాబాద్ నగరం అగ్రగామిగా ఉన్నా 1980 నాటికి మసకబారింది. క్రీడా విధానం ద్వారా దానికి పూర్వవైభవం వస్తుందని ఆశిస్తున్నాం' అని తెలిపారు.




## రాష్ట్రంలో భావి పురోగతి అంతా గ్రీన్ ఎనర్జీతోనే..
# గ్రీన్ ఎనర్జీ తెలంగాణ

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 2034 నాటికి నెట్‌జీరో నగరంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో రానున్న ఐదేళ్లలో పరిశ్రమలు ఉండబోవని వెల్లడించారు. హరిత ఇంధనం (గ్రీన్ ఎనర్జీ) ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని, తెలంగాణలో దానికే ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం ముంబయిలోని బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వాతావరణ మార్పులు, కొవిడ్ వంటి వాటిని వాతావరణ ఎమర్జెన్సీగా ఆయన అభివర్ణించారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గిస్తూ, సురక్షితంగా, వేగంగా అభివృద్ధి చెందే మెట్రోపాలిటన్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలిభారత నగరంగా హైదరాబాద్ నిలవనుందని చెప్పారు. బొగ్గు వంటి సంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీవైపు మారడమే తమ ప్రధాన లక్ష్యమని.. కాలుష్య నియంత్రణ, పునర్వినియోగం, స్థిరశక్తి ఉత్పత్తి విధానాలపై నిరంతర పరిశోధనలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.."గ్లోబల్ సాఫ్ట్‌వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ప్రధాన కేంద్రంగా గుర్తించాయి. అందుకే ప్రపంచంలోనే అత్యధిక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) మన దేశంలో ఉన్నాయి. సాంకేతిక పురోగతిలో తయారీ రంగం ఎక్కువ అవకాశాలు కోల్పోయింది. కరోనా అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారింది. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయి. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయి. వ్యూహాత్మక అభివృద్ధిలో భాగంగా రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించాం. హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని ప్రాంతం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్)గా ఉంటుంది. ఓఆర్ఆర్ నుంచి.. ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా ప్రకటించి దీన్ని తయారీ రంగానికి కేటాయించాం. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనాకు ప్రత్యామ్నాయంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ అభివృద్ధి అంతా గ్రీన్ ఎనర్జీ ఆధారంగానే కొనసాగుతుంది. రాష్ట్రంలో సగటు విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్తు వినియోగమవుతోంది. గత ఏడాది గరిష్ఠ డిమాండ్ 17,162 మె.వా. ఉంటే.. ఈ ఏడాది 19 వేలకు పెరుగుతుందని అంచనా. 2034 నాటికి గరిష్ఠ డిమాండ్ 34 వేల మెగావాట్లకు చేరుతుంది. ప్రస్తుతం రాష్ట్ర విద్యుదుత్పత్తిలో దాదాపు 25 శాతం గ్రీన్ ఎనర్జీ నుంచి వస్తోంది. తయారీ జోన్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న పరిశ్రమలు, డేటా సెంటర్లు గ్రీన్‌ఎనర్జీని కోరుకుంటున్నాయి. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థలోని వనరుల్లో హరిత ఇంధనమే ప్రధానంగా ఉంటుంది.

## ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడిగా మేకల రాజేందర్ రెడ్డి
### అభినందించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ,ఫిబ్రవరి 18(వార్త వేదిక సూర్య): ఐ ఎన్ టి యు సి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మేకల రాజేందర్ రెడ్డిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ



ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా మేకల రాజేందర్ రెడ్డి కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేకల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఐఎన్టీయూసీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఏకం చేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడతానన్నారు. జిల్లాలో సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందుంటానన్నారు. నా ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న కృతజ్ఞతలు తెలియజేశారు.

# మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది: కేటీఆర్

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్ అని ఆరోపణ

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు.ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు.కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారుచేశారు.

## నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు

నాంపల్లి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టుకు బుధవారం బాంబు బెదిరింపు ఈ-మెయిల్ రావడం తీవ్ర కలకలం రేపింది. బుధవారం ఉదయం సుమారు పది గంటలకు నాంపల్లి క్రిమినల్ కోర్టులో.. సీబీఐ కోర్టు మెయిల్‌ను పరిశీలించిన ఏవో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. 'కోర్టులో 12 ఆర్‌డీఎక్స్ బాంబులు అమర్చాం.. మధ్యాహ్నం 12గంటలకల్లా కోర్టు పేలిపోతుందని.. దాంట్లో ఉంది. ఏవో వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. న్యాయమూర్తులను, న్యాయవాదులను, కోర్టు సిబ్బందిని అప్రమత్తం చేయడంతో అందరూ భయాందోళనలతో కోర్టు కాంప్లెక్స్‌లోనుంచి బయటికి పరుగులు తీశారు. సైఫాబాద్ ఏసీపీ ప్రవీణ్‌కుమార్, నాంపల్లి ఇన్‌స్పెక్టర్ సైదులు, ఎస్సై సాయికుమార్ బలగాలు, బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్, జాగిలాల బృందాలు తనిఖీలు చేపట్టాయి. రెండున్నర గంటల పాటు తనిఖీలు చేపట్టి అది ఉత్తుత్తి బెదిరింపేనని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రెండు నెలల క్రితం అంటే డిసెంబరు 18న కూడా ఇలాగే నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చిన విషయం తెలిసిందే.

## విడాకులు ఇచ్చిందనే కోపంతో
# మాజీ భార్య హత్య
### వనస్థలిపురంలోని గ్రీన్ సిటీ కాలనీలో దారుణం

తనకు విడాకులు ఇచ్చిందన్న కారణంతో ఒక వ్యక్తి తన మాజీ భార్యను హతమార్చిన సంఘటన హైదరాబాద్‌లో జరిగింది. వనస్థలిపురంలోని గ్రీన్ సిటీ కాలనీలో ఓ అపార్టుమెంట్‌లో ఉంటున్న సునీతకి గతంలో మహేశ్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. మనస్పర్థలు రావడంతో ఇరువురు విడిపోయారు. సునీత ఏడాది క్రితం అతడికి విడాకులు ఇచ్చి, మరొక వ్యక్తిని వివాహం చేసుకుంది.దీంతో మహేశ్ ఆమెపై కోపం పెంచుకున్నాడు. ఆమె ఇంట్లోకి కత్తులు, పెట్రోల్ డబ్బాతో చొరబడి దారుణంగా హత్య చేశాడు. ఇంట్లోకి ఎవరైనా వస్తే పెట్రోల్ పోసి నిప్పంటిస్తానని బెదిరించాడు. ఘటన అనంతరం మహేశ్ పారిపోతుండటం గమనించిన అపార్టుమెంట్ వాసులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## భారత్ నుంచి ప్రపంచ స్థాయి
# ఏఐ కంపెనీ


(మొదటి పేజీ తరువాయి)

పడుతున్నాయి. ఫ్లిప్‌కార్ట్, ఓయో వంటి దేశీయ అంకురాల విజయాలు అందుకు సాక్ష్యమ'ని పిచాయ్ వివరించారు. 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'కు హాజరైన ఆయన మాట్లాడుతూ 'దేశంలో, ముఖ్యంగా బెంగళూరు వంటి నగరాల్లో ఔత్సాహిక పారిశ్రామిక వ్యవస్థ బాగా రాణిస్తోంది. సర్వమ్ వంటి కంపెనీలు స్థానిక ఏఐ మోడళ్లను అభివృద్ధి చేస్తున్నాయి. అధునాతన ఆవిష్కరణలకు దేశీయంగా పునాది పడుతోంది. అంతర్జాతీయ స్థాయి ఏఐ కంపెనీలను స్థాపించడంలో భారత్‌కు ఎటువంటి అడ్డంకులూ ఎదురుకాబోవ'ని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని సుందర్ పిచాయ్ కలిశారు. నిపుణులైన విద్యార్థులు, ఉద్యోగులతో గూగుల్ ఏ విధంగా అనుసంధానం కాగలదనే అంశాన్ని చర్చించారు.

### మైక్రోసాఫ్ట్ రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు

అంతర్జాతీయంగా ఏఐ అంతరాన్ని పూడ్చేందుకే వర్ధమాన, వెనకబడ్డ దేశాల్లో (గ్లోబల్ సౌత్) ఏఐని విస్తరించడం కోసం ఈ దశాబ్దం చివరికల్లా 50 బిలియన్ డాలర్ల(సుమారు రూ.4.5 లక్షల కోట్ల) పెట్టుబడులు పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. 'గ్లోబల్ సౌత్‌తో పోలిస్తే అభివృద్ధి చెందిన దేశాల్లో (గ్లోబల్ నార్త్)లో ఏఐని అందిపుచ్చుకోవడం రెండింతలు ఎక్కువగా ఉంది. ఈ అంతరం ఇంకా పెరుగుతోంద'ని మైక్రోసాఫ్ట్ వైస్ ఛైర్, ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ పేర్కొన్నారు. ఈ అంతరాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని కంపెనీ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ రెస్పాన్సిబుల్ ఏఐ ఆఫీసర్ నటాషా క్రాంప్టన్ అభిప్రాయపడ్డారు. మొత్తం అయిదు అంశాల్లో(మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, బహుభాషా ఏఐ అభివృద్ధి, స్థానిక ఆవిష్కరణలు, ఏఐ వ్యాప్తి గణన)పై 50 బి. డాలర్లు వెచ్చించనున్నట్లు కంపెనీ తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో భారత్, మెక్సికో, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, మధ్య ప్రాచ్యం, ఆగ్నేయాసియాల్లో 8 బి.డాలర్ల (సుమారు రూ.72,000 కోట్ల)కు పైగా పెట్టుబడులు పెట్టినట్లు సంస్థ గుర్తు చేసింది. మైక్రోసాఫ్ట్ ఎలివేట్‌లో భాగంగా 2030 కల్లా భారత్‌లో 2 కోట్ల మందికి ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపింది.



## నెలవంక దర్శనం.. రంజాన్ నెల ప్రారంభం

జంట నగరాలు, పాతనగరంలోని చార్మినార్ పరిసర ప్రాంతాల్లో ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసం ఆరంభ సంబరాలు చేసుకున్నారు. బుధవారం రాత్రి ఏడున్నరకు ఆకాశంలో చంద్రవంక కనిపించిందని మక్కామసీదు నుంచి రంజాన్ మాసం సైరన్ మోతలు వినిపించాయి. మసీదు పరిసరాల్లో చాంద్ ముబారక్ (చంద్రవంక శుభాకాంక్షలు) అంటూ తరావీ నమాజ్‌కు ముందు ముస్లింలు సంబరాలు చేసుకున్నారు. మక్కామసీదులో బుధవారం రాత్రి తొమ్మిదిన్నరకు తరావీ నమాజ్‌ను కతీబ్ మౌలానా హాఫీజ్ రిజ్వాన్ ఖురేషి నిర్వహించారు. అన్నిచోట్లా రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. గురువారం వేకువజాము నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. నెల రోజులపాటు ఇవి కొనసాగుతాయి.

## కాంగ్రెస్ అగ్రనేతలకు హరీశ్‌రావు బహిరంగ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు వేర్వేరుగా బహిరంగ లేఖలు రాశారు. "తెలంగాణ క్యాబినెట్‌ను దిల్లీకి పిలిపించుకుని.. మీరు చేయబోయే 'సమీక్ష'ను చూస్తుంటే ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది. స్వయంపాలన కోసం, స్వీయ రాజకీయ అస్తిత్వం కోసం ప్రాణత్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని ఇది భంగపరుస్తోంది. తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై సమీక్ష నిర్వహిస్తున్న మీకు ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చి ఇచ్చిన మీ హామీలను గుర్తు చేస్తున్నా. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచింది. సోనియాగాంధీ స్వయంగా రాసిచ్చిన బాండ్ పేపర్లకు విలువ లేకుండా పోయింది. రైతు డిక్లరేషన్‌ను విస్మరించారు. రెండు లక్షల ఉద్యోగ నియామకాలు చేస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి క్రమం తప్పకుండా ఖాళీలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు రూ.4,000 భృతి ఇస్తామని, 18 ఏళ్లు పైబడిన ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటరు ఇస్తామని సరూర్‌నగర్ స్టేడియంలో చేసిన ప్రకటన ఇంతవరకూ అమలు కాలేదు.

## బాల్క సుమన్‌కు
# రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

వంశీ కృష్ణ కాన్వాయ్‌ను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. ఈ ఘటనలో మంత్రి ప్రయాణిస్తున్న కారు అద్దాలు ధ్వంసమయ్యాయి.ఈ దాడికి బాల్క సుమన్ నాయకత్వం వహించారని, పోలీసుల బారికేడ్లను స్వయంగా ఆయనే మంత్రి కాన్వాయ్‌పైకి విసిరారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనపై మంత్రి వివేక్ తీవ్రంగా స్పందించారు. బాల్క సుమన్ గూండాలతో తనపై హత్యాయత్నం చేయించారని ఆరోపిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని, దాడికి పాల్పడ్డారని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఫిర్యాదు మేరకు బాల్క సుమన్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగానే ఆయన్ను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ ఘటనతో మంచిర్యాల జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. గొడవల కారణంగా క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను అధికారులు వాయిదా వేశారు.

## జైలు నుంచి విడుదలైన
# ఐబొమ్మ రవి

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ కె.సుజాన నేతృత్వంలోని ధర్మాసనం ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. రవి 90 రోజులకు పైగా జైలులో ఉన్నాడని, ఇప్పటికీ చార్జ్‌షీట్ దాఖలు కాలేదని, దర్యాప్తునకు అతడి సహకారం పూర్తయిందన్న అంశాలను పరిగణనలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేసింది.అయితే, బెయిల్ ఇచ్చే క్రమంలో కోర్టు పలు కఠిన షరతులు విధించింది. దేశం విడిచి వెళ్లరాదని, పాస్‌పోర్టును కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు సీసీఎస్ పోలీసుల ఎదుట హాజరు కావాలని, సాక్షులను ప్రభావితం చేయవద్దని స్పష్టం చేసింది. షరతులు ఉల్లంఘిస్తే బెయిల్‌ను రద్దు చేస్తామని ధర్మాసనం హెచ్చరించింది.



## పనకబండలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మోత్కూరు: ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా మండలంలోని పనక బండ గ్రామంలో మంగళవారం రాత్రి బారాస గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, నాయకులు లోతుకుంట అనిల్, ముక్కాముల అంజయ్య, నల్లభోగుల సతీష్, పైళ్ళ రమేష్, పోన్నె బోయిన మత్స్యగిరి, ఓర్సు సిద్ధయ్య, పొన్నెబోయిన అంజయ్య,లోతుకుంట మత్స్యగిరి, గురజాల నగేష్ ,గంధమల్ల కిష్టయ్య, మారపాక శేఖర్ బత్తిని మల్లేష్, యాదగిరి,జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు: ఫిబ్రవరి 18 ( వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఇటీవల గెలిచిన గౌడ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్లు గనగాని శైలజ, నర్సయ్య గౌడ్, బీసు శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల వెంకన్న గౌడ్ లతో పాటు 2వార్డు కౌన్సిలర్ కురిమిళ్ల ప్రమీల,రాములు లను కంఠమహేశ్వర స్వామి కమిటీ. ఆధ్వర్యంలో ఆ ఆలయం వద్ద



పూలమాలలు,శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తిని శ్రీనివాస్, బుర్ర కృష్ణ ,లోడే యాదయ్య సూధగాని యాదగిరి గౌడ్,చాపల అంజయ్య, బైరగోని ఉపేందర్ , బుర్ర శ్రీనివాస్ గౌడ్, గనగాని చంద్రయ్య బుర్ర లచ్చయ్య, బుర్ర శ్యాం ప్రసాద్, బుర్ర యాదయ్య, లోడే రాజు, బుర్ర నర్సయ్య,బోయిని లచ్చయ్య , బుర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం

**చౌటుప్పల్, వార్త వేదిక సూర్య, ఫిబ్రవరి 18 :**
చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ను బుధవారం సన్మానించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గాల రాము గౌడ్. వారితోపాటు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించినందుకు మునుగోడు



శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీసీ ల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో బీసీలకు జనాభ కు అనుగుణంగా స్థానాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్, అన్నమోని శివాజీ, యాట సంతోష, రాకేష్, రోహిత్, రాజేష్, వర్కాల ప్రసాద్, శివశంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**మోత్కూరు: ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండాపురం గ్రామంలో అనారోగ్యంతో మన్నె సత్యనారాయణ మంగళవారం రాత్రి అకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం



ఆయన కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి మృతుని సతీమణి అండాలు కు 5000 వేల రూపాయలను శ్రీకాంత్ ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశమేని రవి కుమార్, మన్నె రవి తదితరులు ఉన్నారు.



## చిన్న,మధ్యతరహా వ్యాపారులు పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి


### జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్

**మోత్కూరు; ఫిబ్రవరి 18 ,(వార్తా వేదిక సూర్య):**
సుక్మా , చిన్న మధ్య తరహా వ్యాపారవేత్తలు పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్విని చేసుకోవాలని జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరి కుంట్ల రంజిత్ కుమార్ కోరారు. బుధవారం నాడు ర్యాంపు ప్రాజెక్టులో భాగంగా మండలంలోని మహిళా సమైక్య కార్యాలయంలో పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 35 మందికి సాంప్రదాయ రుచిదారులు శిల్పులు, సుక్మా, మధ్య తరహా వ్యాపారవేత్తలకు పథకం ప్రయోజనాలు రుణ సదుపాయాలు శిక్షణ టోల్ కిట్ సహాయం వ్యాపార అభివృద్ధి అవకాశాలపై కులకుశంగా వివరించారు. బ్యాంకులు వాటి పరిమితులు విధి విధానాలు ఏలా మంజూరు చేస్తాయో వాటి షరతులు తదితర అంశాలపై ఎస్ బి ఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు





మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ర్యాంపు కార్యక్రమం ద్వారా ఎం ఎస్ ఎం ఈ ల పనితీరు మెరుగుపరచడం, నైపుణ్యఅభివృద్ధి,ఆర్థిక సహాయం, టూల్కిట్ ప్రోత్సాహకాలు, డిజిటల్, మార్కెటింగ్ మద్దతు కల్పించడం, సామర్థ్య వృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టుకొని వ్యాపారాలలో రాణించాలని పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ బతుకమ్మ పట్ల అవగాహన కల్పించడం తోపాటు లబ్ధిదారులు సమస్యలు పరిష్కరించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ మహేష్ లక్ష్మి ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.









## గంధమల్ల రిజర్వాయర్ భూ బాధితులకు చెక్కుల పంపిణీ

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య):**
గంధ మల్ల రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్ భాస్కరరావు, తో కలసి 412 మంది రైతులకు ఎకరానికి 24 లక్షల 50 వేల చొప్పున 87 ఎకరాలకు 22 కోట్ల 80 లక్షల 58 వేలు గంధ మల్ల బండ్ పోర్షన్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు . ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గంధ మల్ల రిజర్వాయర్ కోసం రైతులు భూములు ఇవ్వడం వలన ఎనిమిది మండలాలలో50 వేల ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులు బాధపడకుండా ఉండేందుకు రిజర్వాయర్ కట్టిన తర్వాత ఉపాధి కోసం, వారి కుటుంబాలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భూ సేకరణ విషయంలో రైతుకు ఇంత పెద్ద మొత్తాన్ని ఇప్పించిన ఘనత కలెక్టర్, అదనపు కలెక్టర్ దే అని అన్నారు.

జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతుల కోసం చెక్ లను పంపిణి చేయడం జరిగిందని, ఈ పరిహారం తో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇరిగేషన్ యస్ ఈ రవీందర్, ఈ ఈ రఘునాథ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,, తుర్కపల్లి ఎమ్మార్వో జలకుమారి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలి

### బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ హనుమంతరావు

**( యాదాద్రి భువనగిరి బ్యూరో )**
**ఫిబ్రవరి 18 వార్తా వేదిక సూర్య**
యాదాద్రి భువనగిరి జిల్లాలో బ్యాంకులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు, సూచించారు.

బుధవారం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ మరియు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ DCC)/DLRC సమావేశం నిర్వహించారు.

సమావేశంలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, 2025?26 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 2025 వరకు సాధించిన ప్రగతిపై సమీక్షించారు.

2025-26 సంవత్సరానికి గాను 6717.56 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5966.30 కోట్ల రుణాలు మంజూరు చేయబడినట్లు ఎల్‌డిఎం శివ రామ కృష్ణ తెలిపారు. ఇది వార్షిక ప్రణాళికలో 88.82 శాతం సాధనగా పేర్కొన్నారు.

ప్రాధాన్యతా రంగానికి 5392.22 కోట్ల రుణ ప్రణాళిక లో 4219.15 కోట్ల రుణాలు మంజూరు చేయబడినట్లు తెలిపారు. ఇది 78.25 శాతం సాధన. గ్రామీణాభివృద్ధి శాఖ మరియు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు 611.18 కోట్ల ప్రణాళికగా గాను 502.97 కోట్ల రుణాలు మంజూరు చేయగా, 82.3 శాతం సాధన నమోదైందని . అదేవిధంగా, MEPMA ద్వారా 104.08 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగింది.

కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎంఈజీపీ,పీఎం విశ్వకర్మ,పీఎం స్వనిధి, జన సురక్ష





పథకాల వంటి పథకాల లక్ష్యాలను బ్యాంకులు సమయానికి పూర్తి చేయాలని సూచించారు.

కార్యక్రమం అనంతరం రాబోయే 2026-27 సంవత్సరానికి నాబార్డ్ రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (PLP) కరదీపికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. నాబార్డు ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా రంగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక మరియు ఆర్థిక సామర్థ్యాలను అంచనా వేసి, దాని ఆధారంగా లీడ్ బ్యాంక్ వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ (DCP) రూపొందిస్తుంది.

యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన 2026-27 పీఎల్‌పీ ప్రకారం, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు కోసం 1182.52 కోట్లు, విద్యా రుణాలకు 22.57 కోట్లు, గృహ రుణాలకు 90.34 కోట్లు మరియు ఇతర ప్రాధాన్యతా రంగాలకు 28.58 కోట్లు కలిపి మొత్తం ప్రాధాన్యతా రంగానికి 6337.71 కోట్ల ఆర్థిక అవకాశాన్ని నాబార్డ్ అంచనా వేసింది.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా పరిశ్రమల శాఖ జీఎం రవీందర్, RBI ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, నాబార్డ్ డీడీఎం రవీందర్, MEPMA డీఎంసీ రమేష్, ఎల్‌డిఎం శ్రీ కె. శివ రామ కృష్ణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్

**రామన్నపేట(వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండలం ఇంద్రపాలనగరంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ది దారులైన వారికి ఏర్పుల రాములు,మండల రాంచరణ్, బోదాసు నర్సమ్మ, బోదాసు శంకరయ్య, గార్లకు చెక్కుల పంపిని చేసిన రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ గారు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం,



వార్డు మెంబర్లు పంది రాజు, సింగనబోయిన బాలరాజు, రాధారపు మహేష్,కప్పల మంగమ్మ రాజు, సీనియర్ నాయకులు పుంటికూర శంక రయ్య, మల్లం మల్లయ్య,

పబ్బు రమేష్,నల్ల భాస్కర్, కోల్కులపల్లి వెంకటేష్,కనకబోయిన వెంకటేష్, రుద్రాల విక్కీ,గర్దాసు వేణు తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిస్టులు సామజిక బాధ్యతతో పనిచేయాలి

## టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ ఆవిష్కరణ సభలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 18 ,(వార్తా వేదిక సూర్య)** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రంగారెడ్డి యూనిట్ పాత్ర ప్రశంసనియమని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు నాంపల్లి లోని మీడియా అకాడమీ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే రూపొందించిన రంగారెడ్డి జిల్లా మీడియా డైరీని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీమ్, సత్యనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద భీమా కల్పించటంతో పాటు, నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి అండగా యూనియన్ నిలబడటం మంచి పరిణామం అన్నారు.జిల్లాలో చనిపోయిన జర్నలిస్టుల జాబితా ఇవ్వాలని వారి కుటుంబాలకు అకాడమీ ద్వారా సహాయం అందిస్తాం అన్నారు. అదేవిదంగా మృతి చెందిన జర్నలిస్ట్ ల భార్య లకు 5 సంవత్సరాల వరకు 3 వేల రూపాయల పెన్షన్‌తో పాటు, 10 వ తరగతి లోపు చదివే పిల్లలకు ప్రతి నెల ఒక వేయి రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు.

విలేకరులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని, అది కాపాడుతూ సామాజిక బాధ్యతతో పనిచేయాలన్నారు.అదేవిదంగా జర్నలిస్టులు ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. జిల్లా సమగ్ర సమాచారంతో డైరీని రూపొందించిన రంగారెడ్డి జిల్లా శాఖను శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.మీడియా అకాడమీ ద్వారా రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు శిక్షణ కుడా ఇవ్వటం జరిగిందన్నారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం లోనే కాకుండా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే -ఐజేయూ మాత్రమే అని అన్నారు.రంగారెడ్డి జిల్లాలో విద్య, వైద్య పరంగా యూనియన్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.నూతన డైరీ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా జర్నలిస్ట్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ షాబాద్ లో మృతి చెందిన జర్నలిస్ట్ రాములు కుటుంబానికి 8 లక్షల సహాయం అందించటం జరిగిందన్నారు. జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లా సమగ్ర సమాచారంతో రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ 2026 ను రూపొందించటం జరిగిందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ సహకారంతో జిల్లా జర్నలిస్టు లకు రెండు రోజుల శిక్షణా తరగతులు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. అదేవిదంగా రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ సూచనల మేరకు జిల్లా జర్నలిస్టులకు పలు నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు, రానున్న రోజుల్లో మిగతా నియోజకవర్గాల్లో కూడా పూర్తి చేస్తామన్నారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ లను శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్, స్టాఫ్ రిపోర్టర్లు జంగయ్య, ఫణింద్ర, జిల్లా ఉపాధ్యక్షులు భీమయ్య,కార్యదర్శులు ఆంజనేయులు, సూర్యనారాయణ, రమేష్, జిల్లా కోశాధికారి శశిపాల్ రెడ్డి,శేరిలింగంపల్లి, రాజేంద్ర నగర్ నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్, దామోదర్ రెడ్డి, ఎలాక్ట్రానిక్ మీడియా కోశాధికారి మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు దర్శనం జంగయ్య, ఇలియాజ్,సీనియర్ రిపోర్టర్లు సుభాష్, శేఖర్,తిరుపతి రెడ్డి,శంకర్, రత్నం, యాసీన్, బస్వారాజ్, ఫరీద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## స్కాలర్ షిప్స్ రియాంబర్స్ మెంట్ సంబంధం లేకుండా విద్యార్థులకి హాల్ టికెట్స్ & సర్టిఫికెట్స్ ఇవ్వాలి

## రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రజినీకాంత్, టి.నాగరాజు

**నల్లగొండ , ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య )**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నేటి నుండి రెండు రోజులు జరగనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర అద్యక్ష కార్యదర్శులు ఎస్ రజినీకాంత్, టి.నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు మార్పు కావాలి అని కోరుకున్నారు. మార్పు తో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో గెలిపించి అధికారం కట్టబెట్టి రెండు సంవత్సరాలు పూర్తి ఐన ఇప్పటి విద్యాశాఖకి మంత్రి లేక ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ ల యాజమాన్యం ఇష్టం వచ్చినట్లు ఫీజు దోపిడి చేస్తున్నారు. విద్యార్థుల నుండి ఫీజు వసూలు చేస్తూనే మీ స్కాలర్ షిప్స్ ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల కాలేదు అని విద్యార్థులు మెయిన్ పరీక్షలకి హాల్ టికెట్స్ మంజూరు చేయటం లేదు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పై చదువులకి వెళ్ళటం కోసం సర్టిఫికెట్స్ మంజూరు చేయటం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేయటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యార్థులకి ఇవ్వాల్సిన స్కాలర్ షిప్స్ ఫీజు రియాంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంది. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెపుతున్న ముఖ్యమంత్రి తను చూసే శాఖలో విద్యార్థులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి అని నిరసన వ్యక్తం చేస్తే అక్రమ కేసులు పెడుతూ, విద్యార్థులను విద్యాసంస్థల యాజల మాన్యంని బెదిరింపులకు గురిచేస్తున్నారు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలి అని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్, మమత, కిరణ్, అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటి సభ్యులు నరేష్, తారాసింగ్‌లీ రమ్యలీ శ్రీకాంత్, అక్బర్, అజయ్, భరత్, విఘ్నేష్,జిల్లా ఆఫిస్ బేరర్స్ కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య, కోరే రమేష్ ,బుడిగ వేంకటేష్, మారుపాక కిరణ్, స్పందన రియాజ్,తదితరులు పాల్గొన్నారు.

# జూకంటి జెన్నయ్య పేరుతో బెంచీల ఏర్పాటు

### ప్రజల శ్రేయస్సే తన ఆశయ లక్ష్యం

### కొడుకుగా తండ్రి పేరును నిలుపుతూ పాలక సభ్యుడిగా రాణిస్తున్న జూకంటి మధు

### 12వ వార్డు సభ్యునిగా రాయకుంట పల్లి గ్రామ ప్రజానీకానికి శిరస్సు వంచి నమస్సుమాంజలి

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :** గ్రామపంచాయతీ 12వ వార్డు సభ్యులు, మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు గారు తన స్వంత నిధులతో రాయికుంట పెల్లి మరియు మోటకొండూరు గ్రామంలో వృద్ధులకు వికలాంగులకు మహిళలను దృష్టిలో ఉంచుకొని తన తండ్రి గారు కీ, శే, జన్నయ్య పేరుమీద పలుచోట్ల బెంచీలను వేయడం జరిగింది.





# యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం

**నల్లగొండ, ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ పట్టణ కేంద్రంలో బుధవారం ప్రభుత్వ హాస్పటల్ దగ్గర ఆర్టిసి కాలనీ రోడ్ నల్గొండ యశోద హాస్పిటల్, మలక్ పేట హైదరాబాద్ వారి సౌజన్యంతో శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్, న్యూరోసై యాట్రిక్ కౌన్సిలింగ్ సెంటర్ యందు ఉచిత మెగా



వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేక్ పేట యశోద వైద్య బృందం మాట్లాడారు. థైరాయిడ్, డయాబెటిక్ హార్మోన్స్, కార్డియాలజీ వైద్య మొదలగు వాటిని డాక్టర్ జయ ఆదిత్య ఘోష్ కన్సల్టెంట్ ఎండోక్రైనాలజీ యశోద హాస్పిటల్, స్థూలకాయత్వం, బిపి, ఎముకల బలహీనత, థైరాయిడ్, అధిక షుగర్, సంతానం కలగకపోవడం, మరియు ఉప్పలపాటి యోగేంద్ర ఎంపీపీ ఎస్ ఎండి సైకియాట్రి ఆధ్వర్యంలో మానసిక వైద్య నిపుణులు మద్యం సిగరెట్ మాదిగ ద్రవ్యాలకు అలవాటు సెక్స్ సమస్యలు, మొదలగు వాటిని అవసరం మేరకు ఆధునిక పద్ధతిలో కౌన్సిలింగ్ సైకోతెరపి మరియు అడ్మిషన్స్ సౌకర్యం కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి తేజస్వి పాలి క్లినిక్ డాక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెరటపల్లిలో మార్కండేయ స్వామి 81వ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**గట్టుప్పల, ఫిబ్రవరి 18(వార్త వేదిక సూర్య):**




గట్టుప్పల మండలంలోని తెరటపల్లి గ్రామంలో మార్కండేయ స్వామి 81వ బ్రహ్మోత్స వాలు జాతర ప్రారంభం 20న పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం 21 న రథోత్సవం పూజ కార్యక్రమలు అనంతరం సాంస్కృతిక దాత మాజీ సర్పంచ్ విరమల్ల శ్రీషేలం ఆధ్వర్యంలో జానపద కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమలు జరుగు తాయని దేవస్థాన కమిటి సభ్యులు తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన దోర్నాల భరద్వాజ్ నేత

**గట్టుప్పల ఫ్రిబ్రవరి. 18. (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోర్నాల భరద్వాజ్ నేత తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే ని కలిసి వారి నివాసంలో కేకు కటింగ్ చేసి ఆశీర్వాదం తీసు కున్నారు. పలువురు నాయకులు యువకులు జన్మదిన శుభాకాంక్షలు వారికి తెలియజేశారు.కలిసిన వారిలో దోర్నాల శ్రవణ్, నామని రాజశేఖర్, పెదగని నరేందర్, పున్న శివ,చిలువేరు వేణు, మొద్దు నవీన్, మాధగని దామోదర్,కమ్మం రాంబాబు, ఎర్ర కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్ర స్వామి అనుగ్రహం పొందాలి

**-ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 18(వార్తా వేదిక సూర్య): వీరభద్ర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు. బుధవారం దేవరకొండ మండలం కమలాపురం జాతర సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ కశిరెడ్డి రవీందర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ రేపని ఇద్దయ్య,చెన్నారం సర్పంచ్ రమావత్ తులిసిరం, స్థానిక ఉప సర్పంచ్ బోదసు రాములు,నేనావత్ నాగార్జున,కీమా,వాగ్య నాయక్, సుదర్శన్, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద ప్రమాణ స్వీకారం

**కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 18(వార్త వేదిక సూర్య): సికింద్రాబాద్ నియోజకవర్గం కంటోన్మెంట్ బోర్డులోని నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొన్నారు. అనంతరం ఆమెను ఘనంగా



శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. అదేవిధంగా ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వనంపల్లి జంగమ్మను పరామర్శించిన కె. ఏసురత్నం

మైలర్‌దేవ్‌పల్లి ఫిబ్రవరి 18 (వార్త వేదిక సూర్య) : తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తల్లి వనంపల్లి జంగమ్మ ఈ నెల 12వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో వంట చేస్తుండగా ప్రమా దవశాత్తు మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను మహాబూబ్ నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించగా ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతు న్నారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసురత్నం బుధవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి జంగమ్మను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను



అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కె. ఏసురత్నం మాట్లాడుతూ జంగమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎటువం టి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, సంఘం తరఫున అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కన్నుమూత

మైలర్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 18 (వార్త వేదిక సూర్య): తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి (58) బుధవారం సాయంత్రం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం 6:30 గంటలకు తుదిశ్వాస విడిచారు. కార్మిక నాయకుడిగా, మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పలువురు కార్మిక సంఘాల నాయకులు కొనియా డారు. ఆయన మృతి పట్ల ఏఐటియుసి మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.జైపాల్ రెడ్డి పార్థివ దేహానికి అంత్యక్రియలు రేపు (గురువారం) మధ్యాహ్నం 12:00 గంటలకు వారి స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా, తాడూర్ మండలం, భల్లాన్‌పల్లి గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# లక్ష్మయ్య మృతి బాధాకరం

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి**

**నివాళులర్పించిన బహుజనవాది డాక్టర్ యేకుల రాజారావు,**

**మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్**

దేవరకొండ, ఫిబ్రవరి 18(వార్త వేదిక సూర్య): నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండలం పోలెపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, మాల మహానాడు నాయకులు మరియు వృత్తిరీత్యా మెకానిక్ అయిన పెరుమాళ్ల లక్ష్మయ్య (44) అకాల మరణం చెందారు. గత కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్ (నిమ్స్) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. వృత్తిరీత్యా మెకానిక్ అయినప్పటికీ, మాల మహానాడు ఆశయాల పట్ల నిబద్ధతతో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొనేవారు. లక్ష్మయ్య మృతి పట్ల మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఆయన మరణం బహుజన ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.

బుధవారం రోజు ఉదయం లక్ష్మయ్య భౌతికకాయాన్ని హైదరాబాద్ నుండి స్వగ్రామమైన పోలెపల్లికి తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే బహుజనవాది డాక్టర్ యేకుల రాజారావు, మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, జిల్లా నాయకులు శ్యామ్ సుందర్, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, నియోజకవర్గ




అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినకర్ తదితరులు గ్రామానికి చేరుకుని లక్ష్మయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు నారిమల్ల మల్లేష్, బయ్య శ్రీను, నంది వెంకటయ్య, ఎర్ర వెంకటయ్య, గోకమల్ల చెన్నయ్య, చేపూరి మురళి, ఎన్.ఎస్.యు.ఐ ( ఎన్ ఎస్ యు ఐ ) నాయకులు పానుగంటి శ్రీకాంత్, మరియు ఉపాధ్యాయులు నామ వెంకటేశ్వర్లు, నారుమళ్ల ఇద్దయ్య, చేపూరి చెన్నయ్య, జక్క మల్లికార్జున్ తదితరులు పాల్గొని లక్ష్మయ్య సామాజిక సేవలను స్మరించుకున్నారు. ఒక సాధారణ మెకానిక్ కుటుంబం నుండి వచ్చి సమాజం పట్ల బాధ్యతగా మెలిగిన లక్ష్మయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు.

# డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లుగా విద్యార్థులను అధ్యాపకులు తీర్చిదిద్దాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

నల్లగొండ , ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య): విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు గా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్డు భవనాల డ. సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యాపకులకు సూచించారు. అవసరమైతే ప్రతిరోజూ అదనంగా రెండు గంటలు ఎక్స్ట్రా క్లాసులు తీసుకుని విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లండని అన్నారు.

బుధవారం నల్లగొండ కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ఆలోచించాలన్నారు. ఇంటర్మీడియట్ జీవితంలో టర్నింగ్ పాయింటని,ఈ దశలోనే భవిష్యత్ నిర్ణయమవుతుందని చెప్పారు. విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టాలని సూచించారు.లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధించగలరన్నారు. భవిష్యత్ లో ఏ ఐ (కృత్రిమ మేధస్సు) రంగంలో కూడా అవకాశాలు విస్తృతంగా ఉంటాయని, ఆ దిశగా ఆలోచించాలని చెప్పారు.



బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, స్వంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

ఎంత మంది విద్యార్థినులు డాక్టర్లు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటారో, అంతమందిని చదివించేందుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఐ ఎ ఎస్, డాక్టర్, ఇంజనీర్ కావాలనే లక్ష్యాల కోసం నాపూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థినులందరికీ ఎంసెట్ కోచింగ్ మెటీరియల్ సదుపాయం ఇస్తామని తెలిపారు. ప్రతిరోజు రెండు గంటలు అదనపు తరగతులు నిర్వహించాలని అధ్యాపకులను ఆదేశించారు.విద్యార్థులు ప్రతిరోజు 10 గంటలుకష్టపడి చదువుకోవాలనివిద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదవాలి. కళాశాలకు నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.ఆదివారం లోపు పాత బిల్డింగ్ ను కూల్చి నూతన బిల్డింగులకు కట్టడానికి ప్లాన్ చేయండని కమిషనర్ కు చెప్పారు. తిప్పర్తి ,కనగల్లు మండలంలో ఇప్పటికే జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ లు మాట్లాడారు.ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అమిర్ అలీ. కళాశాల ప్రిన్సిపల్ ఎం పద్మ పాల్గొన్నారు.





# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు

**నేనావత్ బాలు నాయక్**

**1కోటి 16లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు పంపిణి.**

దేవరకొండ ఫిబ్రవరి 18(వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు.కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు.

ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా దేవరకొండ డివిజన్ కి 1759 పనిముట్లు గాను 1కోటి 16 లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తారని అన్నారు. అదేవిధంగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున గ్రామానికి ఒక్క వాలంటరీ నియమించాలని ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ డి ఏ శ్రీలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఎం ఏ ఓ లు రవి కుమార్, రహేన, లక్పతి, యాదగిరి, రాజు, శ్రావణ కుమారి, రావుల పాండు, డిప్యూటీ చైర్మన్ జువేరియా తబస్సుం,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మరుపాకల అరుణ సురేష్ గౌడ్,కౌన్సిలర్లు హన్మంత్ సాయిచంద్ర గౌడ్, అజయ్ , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కమలాపూర్‌లో శ్రీ వీరభద్ర స్వామి వారి జాతర మహోత్సవం

దేవరకొండ ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం దేవరకొండ మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో శిథిలావస్థకు చేరిన ఆలయ పునఃనిర్మాణం కోసం భారీ విరాళం ప్రకటించడం అభినందనీయం విరాళం ఆలయ పునఃనిర్మాణం కోసం 5,50,000/- (అయిదు లక్షల యాభై వేల రూపాయల) అందజేశారు.

జాతర సందర్భంగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి జాతర వేడుకల్లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుపాల్గొన్నారు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నేనావత్ కిషన్ నాయక్ స్పందన ఆలయ పునఃనిర్మాణం అనేది కేవలం భవన నిర్మాణం మాత్రమే కాదని, అది మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను కాపాడుకోవడమేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ దేవరకొండ బి ఆర్ ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు టివిఎన్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వార్డు సభ్యులు అవగాహన పెంచుకోవాలి

ఫిబ్రవరి 18 (వార్త వేదిక సూర్య) వార్డు సభ్యులు తమ విధుల పట్ల అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో బాలాజీ, ఎంపీఓ జనార్దన్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన పంచాయతీ వార్డు సభ్యులకు రెండో రోజైన బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ద్వారా ఆదర్శ గ్రామం రికార్డుల నిర్వహణ, గ్రామపంచాయతీ సమావేశాలు, గ్రామసభ తదితర అంశాలపై వివరించారు. ఇటీవల మండలంలోని నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోర్స్ పర్సన్ లు సైదిరెడ్డి ,ఎస్.కె హుస్సేన్ ,అబ్దుల్ ఖధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మెన్ కాల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంకన్న గుప్తా


మోత్కూరు: ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య):
రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మెన్ కాల్వ సుజాతను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా




బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో రాణించాలని తెలియజేసినట్లు వెంకన్న గుప్తా పేర్కొన్నారు.అనంతరం వెంకన్నను శాలువాతో సుజాత సన్మానం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బండారు ప్రసాద్, మురారిశెట్టి శ్రీధర్ , దామెర సోమయ్య , అనంతుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు, ఫిబ్రవరి 18 (వార్తా వెదిక సూర్య): మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలా పురం గ్రామంలో యాదవ సంఘం నూతన గ్రామ కమిటీ ని బుధవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .యాదవ సంఘం అధ్యక్షులుగా మాంద్ర సత్తయ్య, ఉపాధ్యక్షులుగా దయ్యాల



బీరయ్య ,కోశాధికారిగా మాంద్ర మల్లయ్య, గొల్ల కురుమల సంఘం సొసైటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్తయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## విద్యా రంగంలో ట్రస్మా చేస్తున్న సేవలు అభినందనీయం

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ట్రస్మా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరణ**

నల్లగొండ, ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య):
ట్రస్మా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు.ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యా రంగంలో ట్రస్మా చేస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సంఘం రాష్ట్ర నాయకులు కొలనుపాక రవికుమార్,మరియు ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాదె రవీందర్ రెడ్డి ,జిల్లా జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి , ఎం.అమరేందర్ రెడ్డి,జయరాజ్ , శ్రీపతి శ్రీనివాస్ పోలోజు నాగేందర్,మాసిన జానారెడ్డి,సత్యశ్రీ, ,బిజ్జు జోసెఫ్,ఫయాజ్, చర్లపల్లి గణేష్, వెంకట్ రెడ్డి, జానకిరామ్ రెడ్డి, లింగయ్య, వేణు, హురీన్ సుల్తానా , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పల్లెలైనా.. పట్టణాలైనా.. ప్రజాపాలనే ప్రగతి మార్గం

**ప్రతి ఇంటికి చేరుతున్న సంక్షేమం,**

**ప్రతి వీధిలో జరుగుతున్న అభివృద్ధే అందుకు సాక్ష్యం.**

**ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించాలదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.**

**నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ ఫిబ్రవరి 18( వార్త వేదిక సూర్య):
చింతపల్లి మండలంలోని ధైర్యపురి తండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొని, ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం అత్యంత సంతోషకరమని తెలిపారు.

బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో పేదల అవసరాలు ఏమాత్రం పట్టించుకోలేదని, దొరల మనస్తత్వంతో ప్రజలను పీడించారని విమర్శించారు. తెలంగాణ సమాజానికి స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం, ఉద్యోగ అవకాశాలు అందాలనే లక్ష్యంతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు అధికారంలోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు.

గతంలో పేదలకు రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం ఇచ్చేవారని, ఇప్పుడు పేదలు కూడా సన్న బియ్యంతో గౌరవంగా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. రాష్ట్రంలోని 96 లక్షల



కుటుంబాలకు ఏకధాటిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు.

పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఆ బిల్లులను ప్రతి నెలా ఆర్థిక శాఖ విద్యుత్ శాఖకు చెల్లిస్తోందని తెలిపారు.

గత ప్రభుత్వాల మాదిరిగా దోపిడీ చేయడం, రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం ప్రజా ప్రభుత్వం ఎప్పటికీ చేయదని, ప్రతి రూపాయిని పొదుపుగా వినియోగిస్తూ తెలంగాణ ప్రజానీకం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు

2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. చింతపల్లి మండలంలోని గాసిరాం తండాలో హైమాక్స్ లైట్స్ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న డా.పల్లె కిషోర్ కుమార్

నల్లగొండ, ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య):
తెలుగు నాటక రంగ పద్యాల కళాకారుడిగా, తబలిస్ట్‌గా, స్టేషన్ సింగర్‌గా సంగీతాన్ని ప్రాణంగా భావిస్తూ ముందుకు సాగుతున్న డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ కి నేషనల్ ఐకాన్ అవార్డు లభించడం గర్వకారణంగా నిలిచింది. సంగీతం, సామాజిక సేవల రంగాల్లో ఆయన చూపుతున్న చురుకైన సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం చేశారు. డా. పల్లె కిషోర్ కుమార్ ప్రస్తుతం జనమైత్రి ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ సామాజిక కార్యక్రమాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు ఆయన దాదాపు 175కు పైగా జాతీయ స్థాయి అవార్డులు అందుకోవడం విశేషం. చెన్నై, బెంగళూరు, మైసూరు సహా పలు రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన ప్రతిభకు ప్రశంసలు దక్కాయి. ఈ విజయాలకు ప్రోత్సాహం అందించిన వారిలో ఐఏఎస్ అధికారి రెహ్మాన్, ఇన్ కామ్ టాక్స్ ఆఫీసర్ నాగేశ్వరావు, హైదరాబాదుకు చెందిన సినీ దర్శకుడు డాక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, మరియుజన మైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో మరియు ప్రముఖుల సహకారంతో డా. కిషోర్ కుమార్ తెలుగు నాటక రంగంలో మరింత గుర్తింపు తెచ్చుకుంటున్నారు.ఈ అవార్డు కార్యక్రమం ఫిబ్రవరి 17, 2026న చెన్నైలో ఘనంగా నిర్వహించబడింది. అమెరికా




యూనివర్సిటీ ప్రెస్ మరియు ప్రపంచ శాంతి కోత సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కళా, సామాజిక సేవలకు అంకితమైన వ్యక్తులను సత్కరించింది.డా. పల్లె కిషోర్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకుంటూ, సంగీతం మరియు సామాజిక సేవల ద్వారా సమాజానికి సేవ చేయాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## రైతులందరూ "ఫార్మర్స్ రిజిస్ట్రేషన్" చేయించుకునేలా అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ, ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య):
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ధిని పొందేందుకు జిల్లాలో ఉన్న రైతులందరూ తప్పనిసరిగా "ఫార్మర్స్ రిజిస్ట్రేషన్" చేయించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5, 54, 347 మంది పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు ఉన్నారని, ఇప్పటివరకు 2 లక్షల 41 వేల 39 మంది రైతులు మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తక్కిన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకుగాను రైతులకు అవగాహన





కల్పించాలని, మీ-సేవ లేదా వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర లాగిన్ చేసుకోవాలని చెప్పారు. దీనివలన కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల కింద రైతులు లబ్ది పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రానున్న కాలంలో వ్యవసాయ రంగం మొత్తం డిజిటలైజేషన్ చేయనున్న దృష్ట్యా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి అందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## కాంగ్రెస్ నాయకుల కుట్రతోనే ఓటమి

**7వ వార్డు భీఆర్ఎస్ అభ్యర్థి కానుగు యాదమ్మ బాలరాజు**

చౌటుప్పల్ ఫిబ్రవరి 18 (వార్తా వేదిక సూర్య):
కాంగ్రెస్ నాయకుల కుట్రతోనే చౌటుప్పల్ మున్సిపాలిటీ 7వ వార్డు కౌంటింగ్ లో ఓడిపోయానని చౌటుప్పల్ మున్సిపాలిటీ 7వ వార్డు భీఆర్ఎస్ అభ్యర్థి కానుగు యాదమ్మ బాలరాజు ఆరోపించారు. బుధవారం కానుగు యాదమ్మ బాలరాజు విలేకరులతో మాట్లాడారు.

7వ వార్డు ఎన్నికల కౌంటింగ్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అధికార దుర్వినియోగానికి పాల్పడడంతో తన ఓటమి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత న్యాయంగా ఎన్నుకోబడిన తనను కౌంటింగ్ శైలిలో అధికారులు మొదట ప్రకటించిన



ఫలితాలలో తనను విజేతగా ప్రకటించారని పేర్కొన్నారు. తరువాత రికౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు అధికారులు ప్రకటించారని తెలిపారు. అధికార పార్టీ నాయకులు, రిటర్నింగ్ అధికారులతో కుమ్మక్కై బ్యాలెట్ పేపర్లు తారుమారు చేసి తనకు పడిన ఓట్లను కాంగ్రెస్ అభ్యర్థికి పడినట్లు బ్యాలెట్ పేపర్లను మార్చారని ఆరోపించారు. మున్సిపాలిటీకి సంబంధంలేని కాంగ్రెస్ పార్టీ నాయకులను కౌంటింగ్ హాలులోకి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఫలితంపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు. ఏడో వార్డు ఫలితంపై న్యాయస్థానమును ఆశ్రయించినట్లు చెప్పారు. ప్రజాస్వామ్యమును అపహస్యం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ఆమె కోరారు.

volume : 01, Issue : 264 వార్తా వేదిక సూర్య గురువారం 19, ఫిబ్రవరి 2026



# వేసవిలో శక్తినిచ్చే డ్రింక్స్

ఎండతాపాన్ని తట్టుకోవడానికి, నీరసం రాకుండా ఉండటానికి, ఒళ్లు నొప్పులు రాకుండా, దాహాన్ని కంట్రోల్ చేయడానికి ఐదు జ్యూస్‌లున్నాయి. వాటిని ప్రతిరోజూ తీసుకుంటే, జీర్ణకోశం శుభ్రపడి ఆరోగ్యంగా ఉంటారు. వాటిని ఎలా తయారుచేయాలంటే...

* సగం యాపిల్, కొద్దిగా కొత్తిమీర, అర కీరదోస, ఒక టీ స్పూను నిమ్మరసం, చిటికెడు ఉప్పు, చిటికెడు పంచదార, నాలుగు ఐస్‌క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీరు... వీటన్నింటినీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి రాత్రి నిద్రపోయే ముందు తాగాలి.
* సగం యాపిల్, పది పాలకూర ఆకులు, ఒక టీ స్పూను నిమ్మ రసం, ఒక టీ స్పూను పంచదార, చిటికెడు ఉప్పు, నాలుగు ఐస్ క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీరు... వీటిని మిక్సర్‌లో బ్లెండ్ చేసి సాయంకాలం తాగాలి.



* అర కప్పు పెరుగు, చిన్న అల్లం ముక్క, ఒక టీ స్పూను నిమ్మరసం, చిటికెడు దంచిన పచ్చిమిర్చి, తగినంత ఉప్పు, నాలుగు ఐస్‌క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీరు... అన్నీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి, మట్టి గ్లాసులో పోసి మధ్యాహ్నం తాగాలి.
* ఒక గ్లాసు కొబ్బరి బోండాం నీళ్లు, బోండాలో ఉండే కొబ్బరి మీగడ, చిటికెడు పంచదార, చిటికెడు ఉప్పు, నాలుగు ఐస్‌క్యూబ్స్... అన్నీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి ఉదయం 11 గంటలకు తాగితే బూస్టర్ డోస్‌లా పనిచేస్తుంది.
* పావు కప్పు క్యారెట్, అర కప్పు ఆరెంజ్ జ్యూస్, పావు కప్పు యాపిల్, పావు కప్పు బీట్‌రూట్, చిటికెడు ఉప్పు, చిటికెడు పంచదార, నాలుగు ఐస్‌క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీళ్లు... అన్నీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి ఉదయం బ్రేక్ ఫాస్ట్‌తో పాటు తీసుకోవాలి. వేసవిలో ప్రతీ రోజూ వీటిని తాగితే ఎండదెబ్బ బారిన పడకుండా, నీరసపడిపోకుండా హాయిగా ఉండొచ్చు.

# మానసిక ఆరోగ్యం కోసం..

టీనేజ్‌లో దృఢమైన స్నేహాలు ఉన్న పిల్లల మానసిక ఆరోగ్యం ఎంతో బాగుంటుందట. వారికి యాంగ్జయిటీ, డిప్రెషన్ వంటి మానసిక జబ్బులు దరిచేరవట. అంతేకాదు సోషల్ యాక్సెప్టెన్సీ, స్వీయ అంగీకారం వంటి సద్గుణాలు కూడా వారిలో బాగా ఉంటాయట. అందుకే పిల్లలు నలుగురితో కలివిడిగా ఉండడం, స్నేహాలు పెంపొందించుకోవడాన్ని తల్లితండ్రులు ప్రోత్సహించాలంటున్నారు అధ్యయనకారులు. యుక్తవయసులో వారు పెంపొందించుకున్న సన్నిహిత స్నేహాలు వారిని మానసికంగా దృఢంగా తయారుచేస్తాయట. పిల్లలకున్న స్నేహితులను బట్టి దీర్ఘకాలంలో వారి మానసిక, శారీరక ఆరో



గ్యాలను సైతం కనిపెట్టవచ్చని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. మంచి స్నేహాలున్న హైస్కూలు విద్యార్థులు మానసికపరమైన వివిధ అంశాల్లో ఎంతో మెరుగుదలను ప్రదర్శిస్తారట. కానీ స్కూలు రోజుల్లో తమ ఫ్రెండ్స్ సర్కిల్‌కే పరిమితమైన వారు భవిష్యత్తులో తీవ్రమైన సోషల్ యాంగ్జయిటీకి గురయ్యే అవకాశాలు బాగా ఉన్నాయట.

15 నుంచి 25 సంవత్సరాల వయసులో ఉన్న 169మంది యువతీయువకుల మీద పది సంవత్సరాల పాటు ఈ స్టడీని కొనసాగించారు. ప్రతి సంవత్సరం వీళ్లని పరీక్షించారు. రకరకాలుగా వారి మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేశారు. అలా 25 ఏళ్లల్లో యువతీయువకుల్లో పెరిగిన యాంగ్జయిటీ, సోషల్ యాక్సెప్టెన్సీ, స్వయం అంగీకారం, ఒత్తిడి లక్షణాల తీవ్రతను పరిశీలించారు. యుక్తవయసులో స్నేహాలు లేని వారిలో తక్కువ కాలంలోనే మార్పులు తలెత్తడాన్ని కూడా పరిశోధకులు గమనించారు. తల్లితండ్రులు తమ పిల్లలు మంచి స్నేహాలు చేసేలా ప్రోత్సహించి వారు మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా చూడాలని అధ్యయనకారులు సూచిస్తున్నారు.

గర్భం దాల్చింది మొదలు, తొమ్మిది నెలలు మోసి, పండంటి బిడ్డను ప్రసవించేవరకూ... ప్రతి క్షణాన్నీ, మాతృత్వపు మధురిమల్నీ మనసారా ఆస్వాదిస్తారు మహిళలు. అయితే అరుదుగా కొందరిలో ఆనందానికి బదులు అంతులేని నిరాశానిస్పృహలు అలుముకుంటాయి. మానసికంగా కుంగిపోతారు. బిడ్డ పోషణ గురించిన ఆసక్తి ఉండదు. అర్థం కాని, అర్థం లేని భయాలు, అనుమానాలు చెలరేగుతాయి. కొన్నిసార్లు ఆత్మహత్యలకూ తెగబడతారు. ఈ స్థితే... 'పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్'!



# కుంగిపో వద్దమ్మా!

ఇది కొంత ఆశ్చర్యంగా అనిపించవచ్చు. ఇలా కూడా ఉంటుందా? అని అనిపించవచ్చు. కానీ గర్భిణి లేదా బాలింత డిప్రెషన్‌కు లోనవడం సర్వసాధారణం. ఇందుకు మానసిక కారణాలు ఉండొచ్చు. మానసిక రుగ్మతల పూర్వ చరిత్ర ఉండి ఉండవచ్చు. ప్రసవంతో హార్మోన్ల స్రావాలు హఠాత్తుగా తగ్గడం వల్ల కూడా ఈ పరిస్థితి తలెత్తవచ్చు. విపరీతమైన ఒత్తిడి వల్ల కూడా ఇలా జరగవచ్చు. ఉదాహరణకు.....

అప్పటిదాకా సాధారణ ప్రసవమే జరుగుతుందని అనుకున్నా, ఊహించని కారణాల వల్ల సి సెక్షన్ జరిగినప్పుడు

ప్రసవ సమయంలో ఇబ్బందులు తలెత్తినప్పుడు

భర్త, కుటుంబీకుల తోడ్పాటు లోపించినప్పుడు

ప్రసవం గురించి విపరీతమైన భయాలు ఉన్నప్పుడు

చెప్పుడు మాటలు విని పెంచుకున్న అపోహల వల్ల

చనుబాలు రాకపోయినా

న్యూక్లియర్ ఫ్యామిలీ (భార్య, భర్త తప్ప ఇతరులు ఎవరూ లేని కుటుంబం)

ఇలా.. కారణం ఏదైనా నిరాశకు లోనవుతున్నట్టు అనిపించినా, ఆ లక్షణాలను కుటుంబసభ్యులు గమనించినా వెంటనే వైద్యులను సంప్రతించాలి. 'అలా అనిపించడం మామూలేలే! మేమంతా పిల్లల్ని కన్నవాళ్లమేగా?' అంటూ తేలికగా తీసిపారేయకుండా వెంటనే అప్రమత్తమవడం మంచిది. డిప్రెషన్ ప్రసవం తర్వాతే కాదు, ముందూ రావచ్చు. ప్రసవమై బిడ్డకు 4 నెలల నుంచి ఏడాది వయసొచ్చేవరకూ కొనసాగవచ్చు. ఇది వ్యక్తికీ వ్యక్తికీ, వేర్వేరుగా ఉంటుంది.

### లక్షణాలు సుస్పష్టం!

అకారణంగా ఏడుపు రావడం, కోపం, చీకాకు, నీరసం

నిద్ర పట్టకపోవడం, బిడ్డకు ఎవరైనా హాని తలపెడతారేమోననే భయం, రాత్రుళ్లు మేలుకుని ఉండడం

తమకు తాము లేదా బిడ్డకు హాని తలపెట్టాలనే ఆలోచనలు కలగడం, బిడ్డ మీద అనిష్టం, బిడ్డకు పాలివ్వకపోవడం

ఆత్మహత్య ఆలోచనలు

### తీవ్రత ఎవరిలో ఎక్కువంటే?

సాధారణ మహిళలతో పోలిస్తే, చిన్నప్పటి నుంచీ డిప్రెషన్‌కు లోనవుతున్నవారు, భర్త ప్రేమను పొందలేనివారు, గతంలో ప్రసవ సమయంలో డిప్రెషన్‌కు లోనయినవాళ్లు తప్పనిసరిగా గర్భం దాల్చిన తొలినాళ్లలోనే డిప్రెషన్ బారిన పడుతూ ఉంటారు. వీరిలో గర్భం దాల్చామనే ఆనందం మచ్చుకైనా కనిపించదు. తీవ్రమైన భావోద్వేగాలను వ్యక్తపరుస్తూ ఉంటారు. కొందరికి ప్రసవం ముందువరకూ లేని డిప్రెషన్ తర్వాతి ఏడు రోజులూ తీవ్రంగా ఉంటుంది. ఆ సమయంలో పిల్లలను దగ్గరకు తీసుకోరు. వాళ్లకు పాలివ్వడానికి ఇష్టపడరు. ఆ ఏడు రోజులూ దాటితే ఈ మహిళలు తిరిగి మామూలుగా మారిపోతారు. ఇంకొందరిలో ప్రసవమైన 4వ నెలలో పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్ తీవ్రత పెరుగుతుంది. పిల్లల పెంపకం వారిలో ఒత్తిడిని పెంచుతుంది. ఇలా మొదటిసారి తల్లిగా మారిన మహిళల్లో ఎక్కువ.

### వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి

మహిళలు తమకున్న నిరాశానిస్పృహలను వ్యక్తం చేయడానికి ఇష్టపడరు. కానీ ఇలాంటి భావనలను నిర్లక్ష్యం చేయకూడదు. దానంతట అదే తగ్గిపోతుందిలే! అనే నిర్లక్ష ధోరణీ తగదు. అకారణంగా, ఏమాత్రం మనసు బాధగా అనిపిస్తున్నా, ఊరికే ఏడుపొస్తున్నా, తిండి మీద ఆసక్తి తగ్గినా, నిద్ర పట్టకపోతున్నా వెంటనే గైనకాలజిస్టును కలిసి పరిస్థితి వివరించాలి. ఒకవేళ గతంలో డిప్రెషన్ బారిన పడి ఉంటే ఆ విషయాన్నీ వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి. ఏ మందులు వాడుతున్నదీ చెప్పాలి. ప్రసవం తర్వాత ఏడు రోజుల్లో ఇవే లక్షణాలు మొదటిసారి కనిపించినా అశ్రద్ధ చేయకూడదు. గతంలో ప్రసవానికి ముందుగానీ, తర్వాతగానీ ఈ లక్షణాలు ఎదుర్కొన్న మహిళలు గర్భం దాల్చిన వెంటనే ఈ విషయాన్ని వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి.



### నిర్లక్ష్యం చేస్తే?

డిప్రెషన్ కొంతమందిలో విపరీతమైన ప్రవర్తనకు దారి తీస్తుంది. తమకు తాము హాని తలపెట్టుకుంటారు, లేదా బిడ్డకు హాని తలపెడతారు. ఇంకొందరు మహిళలు భర్తలనూ వదలరు. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలూ వాళ్లను వేధిస్తాయి. తమకున్నది తాత్కాలిక మానసిక అసమతౌల్యం అని గ్రహించలేక, తీవ్రమైన చర్యలకు పాల్పడుతూ ఉంటారు. కుటుంబ సభ్యులకూ అవగాహన లేక వారి ప్రవర్తనను తప్పుబడుతూ ఉంటారే తప్ప ఆరోగ్య సమస్యగా భావించి, వైద్యుల దగ్గరకు తీసుకెళ్లరు. నిజానికి గర్భిణిగా లేదా బాలింతగా ఉన్న సమయంలో నిరాశా నిస్పృహలు తలెత్తడం కొంత సహజమే! దాదాపు 50% మంది మహిళలు ఈ ఇబ్బందిని తప్పక ఎదుర్కొంటూ ఉంటారు. కొందరు దృఢమైన మనస్తత్వం కలిగినవారు మౌనంగా భరించగలుగుతారు. మరికొందరు బలహీనులు దీని బారినపడి ఏకంగా ప్రాణాలు కోల్పోయి కన్న బిడ్డలను అనాథలుగా మిగులుస్తూ ఉంటారు. డిప్రెషన్... ఆ మహిళకే కాకుండా పుట్టిన బిడ్డకూ హానికరమే! ఈ సమస్యను చికిత్సతో నయం చేయకపోతే, వారికి పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక 'అటెన్షన్ డెఫిసిట్ హైపరాక్టివ్ డిజార్డర్'కి గురవుతారు. ఈ పిల్లలు ఎక్కడా నిలకడగా కూర్చోకుండా విపరీతమైన ప్రవర్తన కలిగి ఉంటారు.

### కంగారు పడవద్దు!

మొదటిసారిగా గర్భం దాల్చిన మహిళల మీద చెప్పుడు మాటల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అలాగే చిన్నప్పటి నుంచీ ఏర్పరుచుకున్న అపోహలు కూడా ఎక్కువ ప్రభావాన్నే చూపిస్తాయి. ప్రసవం గురించి, ఆ సమయంలో కలిగే నొప్పి గురించీ పెద్దలు చెప్పే మాటలు మహిళల్లో తెలియని భయాన్ని నింపుతాయి. దాని వల్ల కూడా గర్భిణుల్లో డిప్రెషన్ తలెత్తవచ్చు. తొలి ప్రసవమైతే, ప్రసవం తర్వాత రెండు మూడు రోజులపాటు తల్లి రొమ్ముల నుంచి నీరు లాంటి ద్రవమే కారుతుందిగానీ, పాలు రావు. ఇది చూసి 'నీకు పాలు రావేమో! ఇక నీ బిడ్డకు పోత పాలే పట్టించాలేమో?' అని ఇరుగుపొరుగూ అంటే అది తప్పు. తొలి ప్రసవం జరిగినప్పుడు ఈ లక్షణాలు సహజం. మూడు రోజుల తర్వాత పాలు తప్పకుండా వస్తాయి. కంగారు పడవలసిన అవసరం లేదు. బిడ్డకు పాలు సరిపోతాయి కూడా! ఒకవేళ నాలుగు నెలల తర్వాత పోతపాలు పట్టించే పరిస్థితి వచ్చినా కంగారు పడకూడదు.

గర్భం, ప్రసవం తాలూకు మధురిమలకు అడ్డుగోడగా నిలిచే డిప్రెషన్‌ను పారదోలడం పూర్తిగా మహిళల చేతుల్లోనే ఉంది. లక్షణాల ఆధారంగా పరిస్థితిని గ్రహించి వైద్యుల దృష్టికి తీసుకెళ్లి సమర్థమైన చికిత్స తీసుకోవాలి. అన్నిటికంటే ముఖ్యంగా మహిళలతో పాటు వారి కుటుంబసభ్యులు కూడా అవగాహన ఏర్పరుచుకోవాలి.

### బిడ్డ మీద ప్రభావం తక్కువే!

గర్భిణులకు ఇచ్చే మందుల ప్రభావం ఎంతో కొంత గర్భస్థ శిశువుల మీద, పుట్టిన పసికందుల మీద ఉంటుంది. అయితే తల్లి క్షేమం ప్రధానం కాబట్టి మందులు ఇవ్వక తప్పదు. ఇక పాలిచ్చే తల్లుల పాల ద్వారా పసికందులకు అందే మందుల ప్రభావం కంటే చనుబాల ద్వారా అందే పోషకాలు విలువైనవి. కాబట్టి బిడ్డకు పాలు పట్టించడం మానకూడదు. ఇక సైకోటిక్ దశకు చేరుకున్న తల్లులు బిడ్డలకు పాలిచ్చే పరిస్థితిలో కూడా ఉండరు కాబట్టి భయపడవలసిన అవసరం లేదు.

### చికిత్సలున్నాయి!

ప్రసవం ముందైనా, తర్వాతైనా డిప్రెషన్ తాలూకు లక్షణాలు కనిపిస్తే మొదట కౌన్సెలింగ్ ఇవ్వవలసి ఉంటుంది. వారి మెడికల్ హిస్టరీ ఆధారంగా డిప్రెషన్ గురించి లోతైన అవగాహన ఏర్పరుచుకుని, తదనుగుణంగా చికిత్సను సూచిస్తాం! ప్రారంభంలో కౌన్సెలింగ్ ఉంటుంది. దీంతో చాలావరకూ లో ఫీలింగ్, పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్‌లు తగ్గుముఖం పడతాయి. ఒకవేళ అప్పటికీ తగ్గకపోతే యాంటీ డిప్రెసెంట్లు ఇవ్వవలసి ఉంటుంది. వీటితో కూడా అదుపు కాకుండా సైకోటిక్ దశకు చేరుకుంటే ఆ సమస్యకు తగిన చికిత్స ఇవ్వవలసి ఉంటుంది. ఏదేమైనా గర్భిణుల్లో, బాలింతల్లో ఈ భావోద్వేగాలను అలక్ష్యం చేయకూడదు. లక్షణాలు కనిపించిన వెంటనే కుటుంబసభ్యులే చొరవ తీసుకుని వైద్యుల దగ్గరకు తీసుకెళ్లాలి. కొందరికి కొన్ని నెలలపాటు చికిత్స చేస్తే డిప్రెషన్ పూర్తిగా పోతుంది. కొందరికి అరుదుగా జీవితాంతం మందులు వాడవలసి రావొచ్చు.

# స్మార్ట్‌గా.. ఫిట్‌గా!

**శరీరంలో చేరిన అనవసరమైన కొవ్వును కరిగించడానికి ఆండ్రాయిడ్, ఓఎస్ వెర్షన్లలో అందుబాటులో ఉన్న ఫిట్‌నెస్ యాప్స్ విశేషాలివి...**

### సెవెన్ మినిట్ వర్కవుట్

ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి వ్యాయామం ఎంతో అవసరం. ఈ బిజీ షెడ్యూల్‌లో వ్యాయామానికి ఖాళీ ఎక్కడిది అని ప్రశ్నించే వాళ్లూ ఉంటారు. అలాంటి వాళ్ల కోసమే ఈ యాప్. కనీసం ఉదయం ఏడు నిమిషాలు కేటాయిస్తే చాలు... మిమ్మల్ని ఫిట్ చేయడానికి ఓ యాప్ రెడీగా ఉంది. అదే 'సెవెన్ మినిట్ వర్కవుట్'. ఇందులో వర్కవుట్ ఎలా చేయాలో అన్ని వివరాలతో పాటు డెమో వీడియోలూ ఉంటాయి.




### స్ప్యాట్స్

వ్యాయామం చేస్తున్నారు సరే... ఎలాంటి డైట్ తీసుకోవాలి? డైట్ గురించి తెలియకపోతే కసరత్తులకు ఫలితం ఉండదు. దీనికోసం 'స్ప్యాట్స్' అనే యాప్ ఉంది. ఇందులోకి లాగిన్ అయి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేస్తే దానికి తగ్గ ఫిట్‌నెస్ ప్లాన్‌ను చెబుతుందీ యాప్.

### మై ఫిట్‌నెస్ పాల్

ఎటువంటి ఆహారం తింటే ఎన్ని క్యాలరీలు శరీరంలోకి వెళతాయో, ఏ వ్యాయామం చేస్తే అవి ఖర్చవుతాయో తెలియాలంటే మీ ఫోన్‌లో ఫిట్‌నెస్ పాల్ ఉండాల్సిందే. అంతే కాదు మీరు కొన్న ఆహారం ప్యాకెట్ మీద ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు...కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్లు, కొవ్వు శాతాలు ఆ ఆహారంలో ఎంత ఉన్నాయో చెబుతుంది.

### ట్రైఫెక్టా

క్రాస్‌ఫిట్ ట్రైనింగ్ తీసుకునేవారికి ఈ యాప్ బెస్ట్ ఆప్షన్. క్రాస్‌ఫిట్ ట్రైనింగ్‌కీ, సాధారణ వ్యాయామానికి చాలా తేడా ఉంటుంది. ఈ మధ్యకాలంలో ఈ తరహా శిక్షణకు ఎంతో డిమాండ్ పెరుగుతోంది.

# వారానికోరోజు మజ్జిగ చాలు

ఇంట్లో పేరుకొనే చెత్తను ఎప్పటికప్పుడు తీసేస్తాం. మరి మన శరీరంలో పేరుకొనే మలినాలు. వాటినీ తొలగించాలి లేదంటే అనారోగ్యాలు దాడిచేస్తాయి. వాటిని ఎప్పటికప్పుడు తొలగించడమే కాదు... అవి పేరుకోకుండా కూడా జాగ్రత్తపడాలి. అందుకు ఆయుర్వేద పరంగా ఏం చేయాలో చూద్దామా...

శరీరంలో అనేక రసాయన చర్యలు జరుగుతాయి. వాటిలో భాగంగానే కొన్ని మలినాలు శరీరం నుంచి విడుదలవుతూ ఉంటాయి. ఆహారం జీర్ణమయ్యాక, శ్వాస తీసుకునేటప్పుడు, కండరాల కదలిక... ఇలా ప్రతీ చర్యలోనూ మలినాలు విడుదలవుతూనే ఉంటాయి. ఇవి మలం, మూత్రం, నిశ్వాస, చెమట రూపంలో బయటికి వెళ్లిపోయేలా మన శరీరంలో ఏర్పాట్లున్నాయి. ఇవన్నీ సక్రమంగా జరిగి, శరీరంలో మలినాలు పేరుకోకుండా ఉంటేనే అనారోగ్యాలు దరిచేరవు.

శరీరంలో పేరుకునే రోగకారకాలను టాక్సిన్లు (ఆమం) అంటారు. ఇవి శరీరంలో పేరు కోకుండా ఉండటానికి, అలాగే పేరుకున్న వాటిని బయటికి పంపడానికి పలు పద్ధతులను ఉపయోగించవచ్చు. వాటినే 'లంఘన చికిత్సలు' అంటారు. వీటిలో కొన్నింటిని వైద్యుల పర్యవేక్షణలోనే చేయాలి. అలాగే మరికొన్ని తేలిక పద్ధతులను మనమే సొంతంగా చేసుకోవచ్చు. 'ఉపవాసం', 'పాచనం' అనే రెండు పద్ధతుల ద్వారా శరీరంలోని మలినాలను బయటికి పంపించొచ్చు. ఈ పద్ధతుల్లో భాగంగా మనం తీసుకునే ఆహారాన్నే 'డిటాక్స్ డైట్స్' అంటారు.

నిమ్మరసం, మజ్జిగ: వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థాలను మానేసి, కేవలం ద్రవపదార్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి.

*ఉపవాసం చేయలేని వారు వారానికి ఒక రోజు కేవలం జావ తీసుకున్నా కూడా శరీరంలో పేరుకున్న వ్యాధి కారకాలను తగ్గించు



కోవచ్చు. ఇందుకోసం అర కప్పు బియ్యం, కప్పు పెసరపప్పును విడివిడిగా వేయించి, రెండింటినీ కలిపి కొంచెం బరకగా రవ్వలా మిక్సీ పట్టి భద్రపరుచుకోవాలి. కప్పు రవ్వకి నాలుగు కప్పుల నీరు తీసుకోవాలి. ముందుగా నీళ్లను పొయ్యిమీద పెట్టాలి. అవి మరుగుతున్నప్పుడు రవ్వ వేయాలి. అది ఉడికి, జావలా తయారయ్యాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసిన తాలింపు, చెంచా నెయ్యి వేసుకుని వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలి. ఇలా రోజులో రెండు లేదా మూడు సార్లు ఈ జావని తీసుకుంటే చాలు. ఇలా వారానికి ఒకసారైనా ఘనపదార్థాలు తగ్గించడం మంచిది.

జీర్ణశక్తిని పెంచుకుంటే...ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియనే 'పాచనం' అంటారు. మనం తీసుకునే ఆహారం సంపూర్ణంగా జీర్ణమైతే శరీరంలో వ్యాధికారకాలు పేరుకోవు. అందుకే తేలికగా జీర్ణమయ్యే పదార్థాలనే ఎంచుకోవాలి. అలాగే పొట్ట నిండేవరకు తినకూడదు. ఒకసారి తీసుకున్న ఆహారం పూర్తిగా జీర్ణమయ్యేవరకు మళ్లీ ఏదీ తినకూడదు. రాత్రిపూట ఎనిమిది గంటల్లోపే ఆహారాన్ని తీసుకోవాలి. ఈ నియమాలను పాటిస్తే మలినాలు పేరుకొనే సమస్య ఉండదు.కొన్ని పదార్థాలు జీర్ణశక్తిని పెంచుతూనే, మలినాలను కూడా తగ్గిస్తాయి. అదెలాగంటే...

* ఆహారం తినే ముందు అరచెంచా అల్లం ముక్కలు, చిటికెడు సైంధవ లవణం కలిపి తినాలి. తేలిగ్గా జీర్ణమవుతుంది.
* శొంఠిని నేతిలో వేయించి పొడి చేసి భద్రపరుచుకోవాలి. అన్నంలో మొదటి ముద్దను శొంఠి, నెయ్యి కలిపి తీసుకోవాలి.
* లీటరు నీళ్లను కాచి, వేడిగా ఉన్నప్పుడే ఫ్లాస్కులో పోయాలి. అందులో కొద్దిగా అల్లం ముక్కలు, పావు చెంచా చొప్పున జీలకర్ర, సోంపు, కొద్దిగా మిరియాల పొడి, ఎనిమిది పుదీనా ఆకులు వేసి మూత పెట్టేయాలి. రోజు మొత్తంలో ఈ నీటిని కొద్దికొద్దిగా తాగుతుంటే మలినాలు తొలగిపోతాయి. ఇటువంటి తేలికపాటి చిట్కాలు పాటిస్తే, వ్యాధులబారిన పడకుండా ఉండొచ్చు.



# సతీ లీలావతి.. లవ్ సాంగ్ రిలీజ్

లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ జంటగా నటించిన చిత్రం సతీ లీలావతి. ఈ మూవీకి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగ మోహన్ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా రిలీజ్‌కు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే సతీ లీలావతి మూవీ క్రేజీ లవ్ సాంగ్ విడుదలైంది. రిలీజ్ తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా ఈ మూవీ నుంచి మధురం అంటూ సాగే లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. కార్తీక్, చారులత మణి ఆలపించారు. మిక్కీ జే మేయర్ కంపోజ్ చేసిన ఈ పాట ఆడియన్స్‌ను తెగ అలరిస్తోంది. కాగా.. ఈ సినిమా మార్చి 6న థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీలో నరేష్, వీటీవీ గణేష్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, తాగుబోతు రమేష్, జోషి కీలక పాత్రల్లో నటించారు.

# నిర్మాతలకు విలువ లేదు



టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా పేరు తెచ్చుకున్న దిల్ రాజు, ఇటీవల ఒక కార్యక్రమం లో పాల్గొని నిర్మాతల కష్టాలపై ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పెద్ద సినిమాలు తీయడమే కాకుండా, కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా 'దిల్ రాజు ప్రొడక్షన్స్' అనే బ్యానర్‌ను ప్రారంభించిన ఆయన, ప్రస్తుత కాలంలో నిర్మాతల పరిస్థితిని వివరించారు. "ప్రస్తుత రోజుల్లో నిర్మాతలకు విలువ లేదు. గతంలో అట్లూరీ పూర్ణచంద్రరావు వంటి నిర్మాతలు ఉండేవారు, వారికి ఉన్న విలువ వేరు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. సూపర్‌స్టార్ రజినీకాంత్ ఒకసారి చెప్పినట్లు.. 'నిర్మాత అంటే కేవలం ఇచ్చేవాడు మాత్రమే, మిగిలిన అందరూ తీసుకునేవాళ్లే'.


ఇండస్ట్రీలో అందరూ లాభాలు ఆశిస్తారు, కానీ నష్టాలను మోసేది మాత్రం నిర్మాత ఒక్కడే" అని దిల్ రాజుఎమోషనల్ అయ్యారు. తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'దిల్' సినిమా గురించి మాట్లాడుతూ ఒక ఆసక్తికర సంఘటనను పంచు కున్నారు. "నేను నిర్మాతగా మారిన మొదట్లో అట్లూరీ పూర్ణచంద్రరావు గారికి ఒక మాట ఇచ్చాను. 'దిల్' సినిమాను హిందీలో రీమేక్ చేయాలనుకుంటే, ఆ సినిమా రైట్స్ ఆయనకు ఉచితంగా ఇస్తానని చెప్పాను. ఆయనపై ఉన్న గౌరవంతో ఆ రోజు ఆ నిర్ణయం తీసుకున్నాను" అని దిల్ రాజు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# శుభలేఖ లీక్‌పై అసహనం!



విజయ్ దేవరకొండ రష్మిక వివాహం ఈ నెల 26న జరగనుందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో వారి వెడ్డింగ్ కార్డు లీక్ అయి, అది నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. దీనిపై నటుడి టీమ్ స్పందించింది. వివాహం, రిసెప్షన్‌కు సంబంధించిన అన్ని వివరాలను సోషల్ మీడియాలో పోస్టు చేయడం కరెక్ట్ కాదంటూ అసహనం వ్యక్తం చేసింది. "విజయ్, రష్మిక వివాహానికి సంబంధించి కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. పెళ్లి, రిసెప్షన్.. వివరాలన్నింటినీ వెల్లడిస్తున్నారు. దీనివల్ల వివాహ వేడుకకు హాజరయ్యే అతిథులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశాలున్నాయి. వీరి పెళ్లి వేడుకలకు టాలీవుడ్, బాలీవుడ్‌కు చెందిన వారితోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరు కానున్నారు. అందుకే వివాహ వేడుకలకు సంబంధించిన వివరాలను సామాజిక మాధ్యమాల్లో వెల్లడించడం సరికాదు. పెళ్లికి హాజరయ్యే అతిథులు కాంటాక్ట్ కావాల్సిన ఫోన్ నెంబర్‌నూ వెడ్డింగ్ కార్డుపై ప్రింట్ చేస్తే.. దానినీ పోస్ట్ చేశారు. ఈ విషయంలో సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. పెళ్లి అనేది పూర్తిగా వ్యక్తిగత విషయం. అలాంటి పర్సనల్ ఈవెంట్‌కు సంబంధించి పోస్టులు పెట్టే ముందు వాటి ద్వారా ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు వస్తాయనేది గమనించుకోవాలి" అని విజయ్ టీమ్ పేర్కొంది.

# బాలీవుడ్ హీరో తండ్రి మృతి..



బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర తండ్రి సునీల్ మల్హోత్ర కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ఆయన తుదిశ్వాస విడిచారు. ఫిబ్రవరి 14న ఆయన మరణించినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. తండ్రిని తలచుకుంటూ సిద్ధార్థ్ ఎమోషనల్ పోస్ట్ పెట్టడంతో ఈ విషయం ఖరారైంది. "నిజాయతీ, విలువలతో జీవించారు. క్రమశిక్షణకు మారుపేరు. కాలం ఆయనకు ఎన్నో పరీక్షలు పెట్టినప్పటికీ అన్నిటినీ తట్టుకొని నిలబడ్డారు. ధైర్యంగా అనారోగ్యాన్ని ఎదుర్కొన్నారు. స్ట్రోక్ ఆయనను వీల్‌ఛైర్‌కు పరిమితం చేసినప్పటికీ భయపడలేదు. చివరకు నిద్రలోనే తుదిశ్వాస విడిచారు" అని ఆ పోస్ట్‌లో రాసుకొచ్చారు. తాను ఈ స్థానంలో ఉండడానికే కారణం తన తండ్రే అని సిద్ధార్థ్ గుర్తుచేసుకున్నారు. ఎప్పటికీ ఆయన జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయన్నారు.

# భార్యగా, కూతురిగా, తల్లిగా...



13 ఏళ్ల వయసుకే హీరోయిన్‌గా మారింది మీనా. కథానాయికగా ఎన్నో సినిమాలు చేసింది. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా రాణించింది. ఇప్పటికీ సినిమాలు చేస్తూనే ఉంది. దాదాపు అందరు హీరోలతో జత కట్టిన మీనా మలయాళ స్టార్ మమ్ముట్టికి మాత్రం భార్యగా, కూతురిగా, తల్లిగా నటించింది.

**మమ్ముట్టికి జోడీగా..** ఒరు కొచ్చుకథ ఆరుం పరయత కథ మూవీలో మమ్ముట్టి కూతురిగా నటించింది. 2001లో వచ్చిన రాక్షస రాజవు మూవీలో మమ్ముట్టి ప్రేయసిగా కనిపించింది. ఆ తర్వాత కరుత పక్షికల్, కద పరయుంబల్ సినిమాల్లోనూ మమ్ముట్టితో కలిసి నటించింది. 2014లో మమ్ముట్టి ద్విపాత్రాభినయం చేసిన మూవీ బాల్యకాలసఖి. ఇందులో మమ్ముట్టి తల్లిగా, భార్యగా మీనా యాక్ట్ చేసింది.

# మార్చి 6న సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని



సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని అనే టైటిల్‌తో కొత్త చిత్రం మార్చి 6న థియేటర్లలో విడుదల కానున్న సినిమా ఫ్యామిలీ, క్రైమ్ అంశాలతో ఆసక్తి రేపుతున్న ట్రైలర్ శివాజీ సొంత నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి సుధీర్ శ్రీరామ్ దర్శకుడు ఒకప్పుడు తమ నటనతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన నటుడు శివాజీ, లయల జోడీ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై సందడి చేయబోతోంది. వీరిద్దరూ ప్రధాన పాత్రలలో నటిస్తున్న కొత్త చిత్రం 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'. మార్చి 6న థియేటర్లలో విడుదల కానున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. చాలా ఏళ్ల తర్వాత ఈ జోడీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి.

టీ20 ప్రపంచకప్‌లో

# మనోడు.. మన జట్టుపై



భారత్‌తో మ్యాచ్‌లో నెదర్లాండ్స్ ఓడినా.. ఆ జట్టు స్పిన్నర్ ఆర్యన్ దత్ ఆకట్టుకున్నాడు. కొత్త బంతితో బౌలింగ్‌ను ఆరంభించిన 22 ఏళ్ల ఈ పొడగరి ఆఫ్‌స్పిన్నర్.. మొదట అభిషేక్ శర్మను డకౌట్ చేసి భారత అభిమానులకు షాక్ ఇచ్చాడు. ఎక్కువగా స్పిన్ తిప్పకుండా.. లెగ్ వికెట్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ఆర్యన్ విసిరిన బంతికి అభి క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. పాకిస్థాన్‌తో గత మ్యాచ్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కిషన్‌ను కూడా అతడే పెవిలియన్ చేర్చాడు. 4 ఓవర్లలో కేవలం 19 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. ఆర్యన్ తండ్రిది భారతే. 1980లో అతడి కుటుంబం పంజాబ్‌లోని హోషియార్‌పుర్ నుంచి నెదర్లాండ్స్‌కు వలస వెళ్లింది. అక్కడ స్థిరపడినా.. ఆ కుటుంబానికి భారత్‌తో ఎంతో అనుబంధం ఉంది.

# దక్షిణాఫ్రికా యూఏఈపై ఘనవిజయం

## మెరిసిన బోష్, నోకియా



దిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో లీగ్ దశను దక్షిణాఫ్రికా అజేయంగా ముగించింది. సూపర్-8కు ముంగిట ఆ జట్టు అదిరే విజయాన్ని అందుకుంది. బుధవారం గ్రూప్-డి మ్యాచ్‌లో మార్‌క్రమ్ సేన 6 వికెట్ల తేడాతో యూఏఈని ఓడించింది. పేసర్లు కార్బిన్ బోష్ (3/12), నోకియా (2/28) విజృంభించడంతో మొదట యూఏఈ 20 ఓవర్లలో 122/6కే పరిమితమైంది. అలీషన్ షరాఫు (45; 38 బంతుల్లో 5×4, 1×6), కెప్టెన్ మహ్మద్ వసీమ్ (22; 12 బంతుల్లో 4×4) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. ఛేదనలో డెవాల్డ్ బ్రెవిస్ (36; 25 బంతుల్లో 1x4, 3x6), రికెల్టన్ (30; 16 బంతుల్లో 3x4, 2x6), మార్‌క్రమ్ (28; 11 బంతుల్లో 5x4, 1x6) మెరుపులతో దక్షిణాఫ్రికా 13.2 ఓవర్లలోనే 4 వికెట్లే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఇప్పటికే సూపర్-8 చేరిన సఫారీ జట్టు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలవగా.. యూఏఈ ఒకే విజయం (కెనడాపై)తో టోర్నీని ముగించింది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్ (6) ఇప్పటికే సూపర్-8 చేరింది. నామమాత్రపు పోరు కావడం, భారత్‌తో ఆదివారం సూపర్-8 మ్యాచ్ ఉండడంతో లుంగి ఎంగిడి, మార్కో యాన్సెన్‌లకు బుధవారం దక్షిణాఫ్రికా విశ్రాంతి ఇచ్చింది. నోకియాను టోర్నీలో తొలిసారి ఆడించింది.

# అజేయంగా ముగించిన భారత్...

# నెదర్లాండ్స్‌పై విజయం

## గ్రూప్ దశలో భారత్‌కు అగ్రస్థానం

## చెలరేగిన దూబె

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో నేడు నెదర్లాండ్స్ తో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఆదిలోనే అభిషేక్ శర్మ (0) వికెట్ కోల్పోయినప్పటికీ, ఇషాన్ కిషన్ (18) వేగంగా ఆడాడు. ఆ తర్వాత తిలక్ వర్మ (31), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (34) నిలకడగా రాణించారు. అయితే, అసలు సిసలు విధ్వంసం సృష్టించింది శివమ్ దూబేనే. కేవలం 31 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 66 పరుగులు చేశాడు. చివర్లో హార్దిక్ పాండ్యా (30) కూడా రాణించడంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు సాధించింది. నెదర్లాండ్స్ బౌలర్లలో లోగాన్ వాన్ బీక్ 3, ఆర్యన్ దత్ 2 వికెట్లు తీశారు. 194 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో నెదర్లాండ్స్ గట్టిగానే పోరాడింది. బాస్ డి లీడ్ (33), కోలిన్ అకెర్‌మాన్ (23), జాక్ లయన్-కాచెట్ (26) రాణించారు. అయితే, భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ఒత్తిడి పెంచారు. ముఖ్యంగా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కేవలం 14 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి నెదర్లాండ్స్ పతనాన్ని శాసించాడు. శివమ్ దూబే బంతితోనూ రాణించి 2 వికెట్లు తీయగా, బుమ్రాకు ఒక వికెట్ దక్కింది. దీంతో నెదర్లాండ్స్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 176 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. ఈ విజయంతో భారత్ గ్రూప్ దశను అజేయంగా ముగించింది. తద్వారా 4 మ్యాచ్‌ల్లో 4 విజయాలతో గ్రూప్-ఏలో టాపర్‌గా నిలిచింది. సూపర్-8లో గ్రూప్-1లో ఉన్న భారత్... ఫిబ్రవరి 22న దక్షిణాఫ్రికాతో, ఫిబ్రవరి 26న జింబాబ్వేతో, మార్చి 1న వెస్టిండీస్‌తో తలపడనుంది.



**టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. గ్రూప్-ఏలో భాగంగా తన చివరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 17 పరుగుల తేడాతో నెదర్లాండ్స్‌పై విజయం సాధించింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో శివమ్ దుబే ఈ మ్యాచ్‌లో హీరోగా నిలిచాడు. బ్యాటింగ్‌లో అద్భుత అర్ధశతకం సాధించడంతో పాటు బౌలింగ్‌లోనూ కీలక వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. గ్రూప్-ఏలో భారత్ వరుసగా నాలుగు మ్యాచ్ లు గెలిచి, ఓటమన్నదే లేకుండా సూపర్-8లోకి అడుగుపెట్టనుంది.**



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**